

ఒకట్రెండు నెలల్లో
భారత్ సారీ చెబుతుంది

AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక



15 నెలల తర్వాత ఎట్టకేలకు తాడిపత్రిలో
అడుగుపెట్టిన కేతిరెడ్డి పెద్దారెడ్డి

సంపుటి : 03 సంచిక : 207 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, ఆదివారం 06-09-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## రైతుల సమస్యల్ని పరిష్కరించేలా చూడాలి

### రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

రాష్ట్రంలో యూరియా నిల్వలు, పంపిణీ, సరఫరాపై కృష్ణా, ఎన్టీఆర్, శ్రీకాకుళం, బాపట్ల, విజయనగరం, కడప, ఏలూరు, సత్యసాయి జిల్లాల కలెక్టర్లతో ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.

యూరియా పంపిణీలో సమస్యలపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి సమస్యలు అధిగమించాలన్నారు.





రాష్ట్రంలో యూరియా నిల్వలు, పంపిణీ, సరఫరాపై కృష్ణా, ఎన్టీఆర్, శ్రీకాకుళం, బాపట్ల, మిగతా 2లో

## బెంజ్ కారుపై, హవాయి చెప్పులపై ఒకే జీఎస్టీ వేయలేం కదా



దేశవ్యాప్తంగా ఒకే జీఎస్టీ రేటు ఇప్పట్లో అసాధ్యం

స్పష్టం చేసిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

అభివృద్ధిలో అసమానతలే ప్రధాన కారణమని వెల్లడి

బెంజ్ కారు, హవాయి చెప్పులపై ఒకే పన్ను అన్యాయమన్న మంత్రి

పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తెచ్చే ఆలోచన లేదని స్పష్టం మిగతా 2లో

## 'ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్‌పరం చేసే నీచ చరిత్ర చంద్రబాబుది'

### ఇక్కడున్న క్యాంపుల వల్ల గ్రామానికి ఎలాంటి ప్రయోజనం ఉండదు.

ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేసేందుకు సిద్ధమైన కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు.

శ్రీకాకుళంలో సీదిరి అప్పలరాజు మీడియాతో మాట్లాడారు.మెడికల్ కాలేజీను ప్రైవేట్‌పరం చేసే దౌర్భాగ్యపు చరిత్ర చంద్రబాబుది.



శ్రీకాకుళం: ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేసేందుకు సిద్ధమైన కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీకాకుళంలో సీదిరి అప్పలరాజు మీడియాతో మాట్లాడారు.మెడికల్ కాలేజీను ప్రైవేట్‌పరం చేసే దౌర్భాగ్యపు చరిత్ర చంద్రబాబుది. మిగతా 2లో

## ఇంకెన్నాళ్లు బీఆర్ఎస్‌కు దోచిపెడతారు?



- సభ్యత్వం పేరుతో వసూలు చేసిన పైసల లెక్కలన్నీ తీస్తా
- చైనాతో సంబంధాలు మెరుగుపర్చినా మోదీకి థ్యాంక్స్ చెప్పరా?
- గ్రానైట్ వ్యాపారులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ చురకలు

గ్రానైట్ వ్యాపారులు గత 20 ఏళ్లుగా బీఆర్ఎస్ పార్టీకి దోచిపెడుతూనే ఉన్నారని, ఇలా ఇంకెన్నాళ్లు దోచిపెడతారని కేంద్ర హోంశాఖ మిగతా 2లో

## గురుపూజోత్సవ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉంది

ఎస్ఎల్‌బీసీ పనులు ఒక్క రోజు కూడా ఆలస్యం కావొద్దు

విద్యారంగాన్ని గత ప్రభుత్వం వ్యాపారంగా మార్చుకుందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు.

గత ప్రభుత్వంలో నూతన నియామకాలు లేవని ఆరోపించారు.

గొప్ప చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ మూతపడే పరిస్థితికి వచ్చిందన్నారు.

హైదరాబాద్‌లోని మాదాపూర్ శిల్పకళావేదికలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నదని, విద్యాశాఖను స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రతిసమస్యను పరిష్కరిస్తున్నానని చెప్పారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనూ నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు బోధిస్తున్నట్లు చెప్పారు.

"ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ల కంటే నాణ్యమైన విద్య అందిస్తామని ప్రతిజ్ఞ చేద్దాం

ఏటా 200 మంది టీచర్లను విదేశాలకు పంపి.. అక్కడి విద్యా విధానం అధ్యయనం చేసేలా ప్రోత్సహిస్తాం.

దిల్లీలో కేజ్రీవాల్ రెండోసారి సీఎం కావడానికి ఆయన చేసిన విద్యాభివృద్ధే కారణం. నాకూ స్వార్థం ఉంది.

టీచర్లు బాగా పని చేస్తే నేనూ రెండోసారి సీఎం అవ్వాలనుకుంటున్నా. మీతోపాటే నేనూ కష్టపడతా.

నేను ఫామ్ హౌస్‌లో పడుకుంటా.. మళ్లీ సీఎంను చేయండి అని అనట్లేదు.

### తెలంగాణకు నూతన విద్యా విధానం కావాలి

### విద్యాశాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకురావాలి

### సమీక్షలో తీసుకున్న నిర్ణయాలు పకడ్బందీగా అమలు చేయాలి

### ఎప్పుడూ రాజకీయాలే కాదు.. మానవత్వం కూడా అవసరం

విద్యారంగాన్ని గత ప్రభుత్వం వ్యాపారంగా మార్చుకుందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. గత ప్రభుత్వంలో నూతన నియామకాలు లేవని ఆరోపించారు.గొప్ప చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ మూతపడే పరిస్థితికి వచ్చిందన్నారు. హైదరాబాద్‌లోని మాదాపూర్ శిల్పకళావేదికలో నిర్వహించిన మిగతా 2లో



## బోయిన్‌చెరువును సుందరంగా తీర్చిదిద్దుతాం

ఏపీ



- అభివృద్ధి పనులు ప్రారంభిస్తూ.. ప్రభుత్వంపై కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం ఫైర్
- కూకట్‌పల్లిలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం
- కోటి రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం
- రూ.75 లక్షల వ్యయంతో తాగునీటి పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనుల్లో జాప్యం నెలకొంటోందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అసంతృప్తి వ్యక్తం చేశారు. నిధులు మంజూరైనప్పటికీ పనులు మిగతా 2లో

## వారు జట్టు కడుతున్నారు.. సిద్ధంగా ఉండండి

చైనా అధినేత జిన్‌పింగ్ , రష్యా అధ్యక్షుడు పుతిన్ , ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ ఒకే వేదికపై కనిపించడం అమెరికా అగ్రనేత ట్రంప్‌ను కలవరపాటుకు గురిచేసింది.



చైనా అధినేత జిన్‌పింగ్ , రష్యా అధ్యక్షుడు పుతిన్ , ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ ఒకే వేదికపై కనిపించడం అమెరికా అగ్రనేత ట్రంప్‌ను కలవరపాటుకు గురిచేసింది. మిగతా 2లో

## భారత్, చైనాలనే బెదిరిస్తారా?

శక్తిమంతమైన ఆర్థిక వ్యవస్థలతో వ్యవహరించే తీరు అది కాదు అమెరికాపై పుతిన్ ధ్వజం





బీజింగ్: భారత్, చైనాలపై ఒత్తిడి తెచ్చేలా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రయత్నిస్తున్నారని రష్యా అధ్యక్షుడు పుతిన్ విమర్శించారు.శక్తిమంతమైన ఆర్థిక వ్యవస్థలను మిగతా 2లో


## 500 అడుగుల లోయలో పడిన బస్సు.. 15మంది దుర్మరణం

శ్రీలంకలో ఘోరరోడ్డు ప్రమాదం జరిగింది. 500 అడుగుల లోయలో పడి 15మంది ప్రయాణికులు దుర్మరణ పాలయ్యారు.



కొలంబో: శ్రీలంకలో ఘోరరోడ్డు ప్రమాదం జరిగింది. 500 అడుగుల లోయలో పడి 15మంది ప్రయాణికులు దుర్మరణ పాలయ్యారు. 15మంది తీవ్రంగా గాయపడినట్లు మిగతా 2లో

## వీళ్ళని ఏమనాలో అర్థం కావడం లేదు!



- కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధికార ప్రతినిధి శ్యామల విమర్శలు
- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు కుట్ర జరుగుతోందని ఆరోపణ
- రాష్ట్రాన్ని ఎటువైపు తీసుకెళుతున్నారని ఘాటు వ్యాఖ్యలు మిగతా 2లో

## 'ఈజ్ ఆఫ్ జస్టిస్' కోసం వర్చువల్ హియరింగ్స్ అవసరం

న్యాయం వేగంగా, సులభంగా అందాలన్న సీఎం

వర్చువల్ హియరింగ్స్, ఈ-ఫైలింగ్ అమలు చేయాలని సూచన

పాల్గొన్న సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు

2309 విలేజ్ హెల్త్ క్లినిక్స్ నిర్మాణానికి ఏపీ ప్రభుత్వం ఆమోదం.. గ్రామీణ ఆరోగ్యానికి పెద్దపీట

ప్రతి హెల్త్ క్లినిక్ కు రూ. 55 లక్షలు ఖర్చు

భవన నిర్మాణానికి రూ. 42 లక్షల కేటాయింపు

ప్రహరీ గోడ, నీటి సరఫరా, విద్యుత్ తదితరాలకు రూ. 13 లక్షలు

వివాదాల పరిష్కారానికి కోర్టుల బయట ప్రత్యామ్నాయ మార్గాలను ప్రోత్సహించాలని, న్యాయవ్యవస్థలో ఆధునిక సాంకేతికతను విరివిగా ఉపయోగించాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.

విశాఖపట్నంలో జరిగిన అంతర్జాతీయ మధ్యవర్తిత్వ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

ప్రత్యామ్నాయ వివాద పరిష్కార విధానాల (ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్) ద్వారా ప్రజలకు న్యాయం మరింత వేగంగా, సమర్థవంతంగా అందుబాటులోకి వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

'ఈజ్ ఆఫ్ జస్టిస్' ప్రక్రియలో భాగంగా వర్చువల్ హియరింగ్స్, ఈ-ఫైలింగ్, మొబైల్ ద్వారా కేసు అప్‌డేట్స్ వంటి సౌకర్యాలు కల్పించడం అత్యవసరమని స్పష్టం చేశారు.

### విశాఖలో అంతర్జాతీయ మధ్యవర్తిత్వ సదస్సు

### ముఖ్య అతిథిగా హాజరైన సీఎం చంద్రబాబు

### ప్రత్యామ్నాయ వివాద పరిష్కారాలపై చర్చ

వివాదాల పరిష్కారానికి కోర్టుల బయట ప్రత్యామ్నాయ మార్గాలను ప్రోత్సహించాలని, న్యాయవ్యవస్థలో ఆధునిక సాంకేతికతను విరివిగా ఉపయోగించాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. విశాఖపట్నంలో మిగతా 2లో



## జగన్ అసెంబ్లీకి రాకుంటే జరిగేది ఇదే



- మాజీ సీఎం జగన్ వ్యవహార శైలి పై డిప్యూటీ స్పీకర్ రఘురామ రాజు కీలక వ్యాఖ్యలు చేసారు.
- ఈ నెల 18వ తేదీ నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి.
- ఈ సమావేశాలకు వస్తే అన్ని అంశాల పైన చర్చకు సిద్దమని సీఎం చంద్రబాబు ప్రకటించారు. మిగతా 2లో

## వారు జట్టు కడుతున్నారు.. సిద్ధంగా ఉండండి

అవసరమైతే చైనా, రష్యాలను అడ్డుకొనేందుకు సిద్ధంగా ఉండాలని పెంటగాన్‌ను ఆయన ఆదేశించారు. అమెరికా సేనల్లో భారీస్థాయిలో మార్పులు చేయాలని సూచించారు.అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ ఓ ఛానల్‌తో మాట్లాడుతూ తనకు ట్రంప్ నుంచి ఈమేరకు ఆదేశాలు వచ్చినట్లు అంగీకరించారు. మిలిటరీలో భారీ పునర్ వ్యవస్థీకరణను చేపట్టనున్నట్లు వెల్లడించారు. అదేమీ యుద్ధం కోరుకుంటూ చేసేది కాదని వివరణ ఇచ్చారు. చైనా, రష్యా మరేదైనా దేశం విషయంలో తమ పాలసీ స్పష్టంగా ఉంటుందని పేర్కొన్నారు.నిన్న బీజింగ్‌లో విక్టరీ డే పరేడ్ సందర్భంగా చైనా ఆయుధ ప్రదర్శన అనంతరం ట్రంప్ తీవ్ర ఆరోపణలు చేశారు. చైనా, ఉత్తర కొరియా, రష్యా దేశాలు అమెరికా కు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నాయన్నారు. కానీ, అవి ఎటువంటివో మాత్రం ఆయన వెల్లడించలేదు. చైనాను విదేశీ పాలకుల నుంచి విడిపించడంలో అమెరికా కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. ఆ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమెరికన్ సైనికులను జిన్‌పింగ్ గుర్తిస్తారా, లేదా అనేది పెద్ద ప్రశ్న అని ట్రంప్ పేర్కొన్నారు.

## భారత్, చైనాలనే బెదిరిస్తారా?

నడిపే దేశాల నేతలపై వలసవాద కాలంనాటి వ్యూహాలను ప్రయోగించాలని చూడటం తగదని మందలించారు. 'భాగస్వాము'లతో వ్యవహరించాల్సిన తీరు అది కాదని స్పష్టంచేశారు. చైనా ఆయుధ ప్రదర్శనను వీక్షించడానికి బీజింగ్‌కు వచ్చిన ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "భారత్, చైనాలు రెండూ జనాభాపరంగా పెద్ద దేశాలు. వాటికి రాజకీయ వ్యవస్థలు, సొంత చట్టాలు ఉన్నాయి. శిక్షిస్తామంటూ అలాంటి పెద్ద దేశాలకు చెప్పేముందు వాటికి ఎవరు నాయకత్వం వహిస్తున్నారనేది ఆలోచించాలి. తమ చరిత్రలో క్లిష్ట సమయాలను దాటిన అలాంటి దేశాలు ఎలా స్పందిస్తాయనేది గమనంలో తీసుకోవాలి.

## 500 అడుగుల లోయలో పడిన బస్సు..

## 15మంది దుర్మరణం

స్థానిక పోలీసులు వెల్లడించారు. పోలీసుల వివరాల మేరకు రాత్రి (సెప్టెంబర్4)తంగల్లే మున్సిపల్ కౌన్సిల్ ఉద్యోగులు విహారయాత్రకు బయల్దేరారు. అయితే ఈ విహార యాత్ర కాస్త విషాద యాత్రగా మారింది. ఎల్లా-వెల్లావాయ ప్రధాన రహదారిలోని 24వ కి.మీ పోస్ట్ సమీపంలోని లోయలో బస్సు పడింది. ఈ దుర్ఘటనలో 15మంది ఉద్యోగులు మరణించారు.దుర్ఘటనపై సమాచారం అందుకున్న స్థానికులు,పోలీసులు బాధితుల్ని రక్షించేందుకు ప్రయత్నాలు చేశారు. బాధితుల్ని బదుల్లా టీచింగ్ హాస్పిటల్‌లో చేర్చారు. 500 అడుగుల లోయ కారణంగా వెలుతురు లేకపోవడంతో సహాయక చర్యలకు తీవ్రం ఆటంకం కలిగింది.

## ఇంకెన్నాళ్లు బీఆర్ఎస్‌కు దోచిపెడతారు?

సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. ఒక్కో గ్రానైట్ కటింగ్ మిషన్ ఇండస్ట్రీ నుంచి సభ్యత్వం పేరుతో గ్రానైట్ అసోసియేషన్ రూ.10 లక్షల నుంచి రూ.50 లక్షలదాకా.. దాదాపు 350 నుంచి 500 షాపుల వరకు డబ్బులు వసూలు చేసినట్లు సమాచారం ఉందని, ఆ సొమ్మును ఏం చేశారో చెప్పాలని అన్నారు. గ్రానైట్ వ్యాపారుల నుంచి రూ.వెయ్యికోట్లు తీసుకున్నట్లు తనపై కొందరు దుష్ప్రచారం చేసినా ఎవరూ ఖండించలేదని వ్యాపారులపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని మానకొండూర్, చింతకుంటలో గురువారం గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చిన సంజయ్‌కు పలువురు గ్రానైట్ వ్యాపారులు ఎదురుపడ్డారు.

## బోయిన్‌చెరువును సుందరంగా తీర్చిదిద్దుతాం

ముందుకు సాగడం లేదని ఆయన విమర్శించారు. స్థానిక కార్పొరేటర్ నర్సింహ యాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఓల్డ్ బోయిన్‌పల్లిలో పర్యటించారు. బోయిన్‌చెరువు కట్టమైసమ్మ ఆలయం నుంచి హస్మత్‌పేట డంప్ యార్డు వరకు కోటి రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ రోడ్డు పూర్తయితే అంజయ్యనగర్ వాసుల ప్రయాణ కష్టాలు తీరుతాయని అన్నారు. బోయిన్‌చెరువును అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతానని ప్రజలకు హామీ ఇచ్చారు.అనంతరం శ్రీశ్రీనగర్‌లో రూ.20 లక్షలు, ఇందిరానగర్‌లో రూ.55 లక్షల వ్యయంతో చేపట్టనున్న తాగునీటి పైప్‌లైన్ పనులను కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జంగయ్య, వెంకట్‌రెడ్డితో పాటు శ్రీశ్రీనగర్, ఇందిరానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ల అధ్యక్షులు దుర్గేష్, గిరిసాగర్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## వీళ్ళని ఏమనాలో అర్థం కావడం లేదు!

ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వం నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేసేందుకు ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని వైసీపీ అధికార ప్రతినిధి యాంకర్ శ్యామల తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో వైద్య విద్య భవిష్యత్తుపై ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే కుట్ర జరుగుతోందని విమర్శించారు.గత ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం ఎన్నో సవాళ్లను ఎదుర్కొని రాష్ట్రంలో కొత్తగా 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని శ్యామల గుర్తుచేశారు. "దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో కేవలం 11 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మాత్రమే ఉండేవి. వందేళ్ల క్రితం ఏర్పాటైన ఆంధ్ర మెడికల్ కాలేజీ తర్వాత దశాబ్దాలుగా ఎవరూ కొత్త కాలేజీల గురించి ఆలోచించలేదు" అని ఆమె పేర్కొన్నారు.

## జగన్ అసెంబ్లీకి రాకుంటే జరిగేది ఇదే

మాజీ సీఎం జగన్ వ్యవహార శైలి పై డిప్యూటీ స్పీకర్ రఘురామ రాజు కీలక వ్యాఖ్యలు చేసారు. ఈ నెల 18వ తేదీ నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాలకు వస్తే అన్ని అంశాల పైన చర్చకు సిద్దమని సీఎం చంద్రబాబు ప్రకటించారు.అయితే, తమకు ప్రతిపక్ష హోదా పైన తేల్చాలని వైసీపీ కోరుతోంది. దీంతో.. జగన్ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకుంటే జరిగే పరిణామాల పైన రఘురామ రాజు ఆసక్తి కర విశ్లేషణ చేసారు. ఇప్పుడు ఈ వ్యవహారం రాజకీయంగా ఆసక్తి కరంగా మారుతోంది.మాజీ సీఎం జగన్ ప్రతిపక్ష హోదా అడగటం పైన డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఆసక్తి కర వ్యాఖ్యలు చేసారు. జగన్ చంటి పిల్లోడని.. చందమామా కోసం మారాం చేసినట్లుగా చేస్తున్నారని సెటైర్లు వేసారు. జగన్ 60 రోజులు అసెంబ్లీ సమావేశాలకు రాకపోతే ఆటోమేటిక్‌గా డిస్ క్వాలిఫై అయిపోతారని చెప్పుకొచ్చారు.

## 15 నెలల తర్వాత ఎట్టకేలకు

## తాడిపత్రిలో అడుగుపెట్టిన కేతిరెడ్డి పెద్దారెడ్డి

వైసీపీ నేత, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి 15 నెలల సుదీర్ఘ విరామం తర్వాత ఎట్టకేలకు తన సొంత గడ్డపై అడుగుపెట్టారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఈరోజు భారీ పోలీసు బందోబస్తు మధ్య తాడిపత్రిలోని తన నివాసానికి చేరుకున్నారు.గత కొంతకాలంగా తాడిపత్రిలో నెలకొన్న రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో కేతిరెడ్డి పట్టణంలోకి ప్రవేశించకుండా పోలీసులు ఆంక్షలు విధించారు. దీనిపై ఆయన తొలుత హైకోర్టును, ఆ తర్వాత సుప్రీంకోర్టును ఆశ్రయించి న్యాయపోరాటం చేశారు. విచారణ అనంతరం, ఆయన తాడిపత్రి వెళ్లేందుకు సర్వోన్నత న్యాయస్థానం అనుమతి నిచ్చింది. ఈ ఆదేశాల మేరకు పోలీసులు పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.ఈ ఉదయం తిమ్మంపల్లిలోని ఓ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కేతిరెడ్డి పెద్దారెడ్డి తన అనుచరులతో కలిసి తాడిపత్రికి బయలుదేరారు. ఐదు వాహనాలు, 40 మంది అనుచరులతో కూడిన కాన్వాయ్‌తో ఆయన పట్టణంలోకి ప్రవేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 15 నెలల తర్వాత తాడిపత్రికి రావడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. "సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పోలీసులు నాకు భద్రత కల్పించారు. వారికి అన్ని విధాలా సహకరిస్తాను. తాడిపత్రి ప్రజల సమస్యలు తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తాను" అని కేతిరెడ్డి స్పష్టం చేశారు. ఆయన రాకతో తాడిపత్రి రాజకీయాలు మరోసారి వేడెక్కాయి.

## ఒకట్రెండు నెలల్లో భారత్ సారీ చెబుతుంది

భారత్, అమెరికాల మధ్య వాణిజ్య సంబంధాలు ఉద్రిక్తంగా మారాయి. రష్యా నుంచి చమురు కొనుగోలు విషయంలో భారత్ వైఖరిపై అమెరికా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అమెరికా ఒత్తిళ్లకు తలొగ్గకుండా తన జాతీయ ప్రయోజనాలకే కట్టుబడిన భారత్, రానున్న ఒకట్రెండు నెలల్లో దిగివచ్చి తమతో వాణిజ్య ఒప్పందం కోసం క్షమాపణ చెబుతుందని అమెరికా వాణిజ్య మంత్రి హోవార్డ్ లూట్నిక్ సంచలన వ్యాఖ్యలు చేశారు.బ్లూమ్‌బర్గ్‌కు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో లూట్నిక్ మాట్లాడుతూ.. "ఇంకో నెల, రెండు నెలల్లో భారత్ చర్చల కోసం మా వద్దకు వస్తుంది. అప్పుడు వారు క్షమాపణ చెప్పి డొనాల్డ్ ట్రంప్‌తో ఒప్పందం చేసుకోవడానికి ప్రయత్నిస్తారు" అని జోస్యం చెప్పారు. అమెరికాకు మద్దతు ఇవ్వని పక్షంలో, భారత్ నుంచి వచ్చే ఎగుమతులపై 50 శాతం టారిఫ్‌లు చెల్లించాల్సి వస్తుందని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. "ఇదంతా కేవలం ధైర్యం ప్రదర్శించడమే. అతిపెద్ద క్లయింట్‌తో గొడవపడటం బాగుంటుంది. కానీ చివరికి వ్యాపార వర్గాలు అమెరికాతో ఒప్పందం కోరుకుంటాయి" అని ఆయన వ్యాఖ్యానించారు.

## గురుపూజోత్సవ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉంది

గురుపూజోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురుపూజోత్సవ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందన్నారు. విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నదని, విద్యాశాఖను స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రతిసమస్యను పరిష్కరిస్తున్నానని చెప్పారు. విద్యాశాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరముందని, తెలంగాణకు నూతన విద్యా విధానం కావాలని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లోనూ నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు బోధిస్తున్నట్లు చెప్పారు. "ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ల కంటే నాణ్యమైన విద్య అందిస్తామని ప్రతిజ్ఞ చేద్దాం. ఏటా 200 మంది టీచర్లను విదేశాలకు పంపి.. అక్కడి విద్యా విధానం అధ్యయనం చేసేలా ప్రోత్సహిస్తాం. ఢిల్లీలో కేజ్రీవాల్ రెండోసారి సీఎం కావడానికి ఆయన చేసిన విద్యాభివృద్ధే కారణం. నాకూ స్వార్థం ఉంది. టీచర్లు బాగా పని చేస్తే నేనూ రెండోసారి సీఎం అవ్వాలనుకుంటున్నా. మీతోపాటే నేనూ కష్టపడతా. నేను ఫామ్ హౌస్‌లో పడుకుంటా.. మళ్లీ సీఎంను చేయండి అని అనట్లేదు. విద్యాభివృద్ధి కోసం టీచర్లు ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తా. ఐటీఐలు అప్‌డేట్ చేసి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌గా మార్చాం. ఏటీసీలో టాటా కంపెనీ కల్పించిన సదుపాయాలు చూస్తే నాకే మతిపోయింది. 140 కోట్ల మంది జనాభా ఉన్న భారత్.. ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణం సాధించలేదు. దక్షిణ కొరియాలో ఒక్క యూనివర్సిటీకి చెందిన వారే 16 స్వర్ణపతకాలు సాధించారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీయండి. వారికి ప్రభుత్వమే అన్ని సదుపాయాలు కల్పిస్తుంది. క్రీడల్లో రాణించిన క్రికెటర్ సిరాజ్, బాక్సర్ నిఖత్ జరీన్ డీఎస్పీ అయ్యారు" అని రేవంత్ తెలిపారు."చాలా చోట్ల కేజీ టూ పీజీ వరకు ఉచిత విద్య అందడం లేదు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉపాధ్యాయులు క్రియాశీలక పాత్ర పోషించారు. ప్రతి గ్రామానికి జై తెలంగాణ నినాదాన్ని చేరవేసింది ఉపాధ్యాయులే. జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించేలా చేశారు. రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులు తమ సమస్యలను ఏ విధంగా పరిష్కరించుకున్నారు? నేనూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనే ఈ స్థాయికి వచ్చాను. గతంలో గురుపూజోత్సవం ఎప్పుడైనా జరిగిందా..? అందులో సీఎం పాల్గొన్నారా? తెలంగాణ పునర్నిర్మాణంలో టీచర్ల సహకారం కావాలి. పిల్లలు ఎక్కువ సమయం టీచర్ల వద్దే ఉంటారు. పిల్లలతో కలిసే టీచర్ల మధ్యాహ్న భోజనం చేయాలి. వర్సిటీలకు వీసీలను నియమించడానికి గత ప్రభుత్వానికి తీరిక లేదు. ప్రస్తుతం ప్రభుత్వం, టీచర్ల చొరవతో కొత్తగా 3 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. ప్రైవేట్ స్కూళ్ల టీచర్ల కంటే.. ప్రభుత్వ టీచర్లకు నైపుణ్యం ఎక్కువ. వివాదాస్పదమైన విద్యాశాఖ తీసుకోవద్దని నాకు కొందరు సూచించారు. అయినా వినకుండా ఈ శాఖను నా వద్దే ఉంచుకున్నా"అని రేవంత్‌రెడ్డి అన్నారు.సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు అధికారులు పకడ్బందీగా అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. గురువారం వరద బధితులను పరామర్శించేందుకు కామారెడ్డి జిల్లాకు వచ్చిన ఆయన అనంతరం కామారెడ్డి కలెక్టరేట్లో అధికారులు, ప్రజాప్రతినిధులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడారు.రానున్న 15 రోజుల్లో మరోసారి సమీక్ష నిర్వహిస్తానని చెప్పారు. ప్రజా ప్రతినిధులు తమ నియోజకవర్గాలకు సంబంధించిన సమస్యలను సమీక్షలో మంత్రి సీతక్క దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. నిబంధన ప్రకారం కేంద్ర ప్రభుత్వం నుంచి రిలీఫ్ ఫండ్ ను రాబట్టుకోవాలని సూచించారు.భవిష్యత్తులో ఇలాంటి విపత్కర పరిస్థితులు తలెత్తకుండా శాశ్వత ప్రణాళికలు రూపొందించాలన్నారు. వరద నష్టం ఎక్కువగా జరగకుండా ఆ ప్రమతమై సరైన సమయంలో స్పందించి చర్యలు చేపట్టిన అధికారుల కృషిని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. పరిపాలన సౌలభ్యం కోసం వివిధ శాఖలను ఏర్పాటు చేసుకున్నామని, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు.జిల్లా కలెక్టర్లు వివిధ శాఖలన్నింటితో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని సూచించారు.

## 'ఈజ్ ఆఫ్ జస్టిస్' కోసం వర్చువల్ హియరింగ్స్ అవసరం

జరిగిన అంతర్జాతీయ మధ్యవర్తిత్వ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ప్రత్యామ్నాయ వివాద పరిష్కార విధానాల (ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్) ద్వారా ప్రజలకు న్యాయం మరింత వేగంగా, సమర్థవంతంగా అందుబాటులోకి వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. 'ఈజ్ ఆఫ్ జస్టిస్' ప్రక్రియలో భాగంగా వర్చువల్ హియరింగ్స్, ఈ-ఫైలింగ్, మొబైల్ ద్వారా కేసు అప్‌డేట్స్ వంటి సౌకర్యాలు కల్పించడం అత్యవసరమని స్పష్టం చేశారు. ఈ సాంకేతిక మార్పులతో న్యాయ ప్రక్రియ సామాన్యులకు మరింత చేరువవుతుందని అన్నారు.ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ పీఎస్ నరసింహలతో పాటు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ కూడా హాజరయ్యారు. వీరితో పాటు పలువురు ఇతర న్యాయమూర్తులు, సీనియర్ న్యాయ నిపుణులు ఈ సదస్సులో పాల్గొన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ వైద్య సేవలను మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రాష్ట్రవ్యాప్తంగా 2,309 విలేజ్ హెల్త్ క్లినిక్‌ల (ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు) నిర్మాణానికి పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. ఈ మేరకు, జాతీయ ఆరోగ్య మిషన్ (%ఎన్‌హెచ్‌ఎం%) కింద రూ.217.10 కోట్ల నిధులను విడుదల చేస్తూ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది.వీటికి అదనంగా, ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ పథకం కింద మరో 696 కొత్త భవనాల నిర్మాణానికి కూడా అనుమతి లభించింది. ప్రతి హెల్త్ క్లినిక్ యూనిట్ నిర్మాణానికి మొత్తం రూ.55 లక్షలు ఖర్చు చేయనున్నారు. ఇందులో భవన నిర్మాణం కోసం రూ.42 లక్షలు కేటాయించగా, ప్రహరీ గోడ, నీటి సరఫరా, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల కోసం మరో రూ.13 లక్షలు వినియోగించనున్నారు.గ్రామీణ, ఏజెన్సీ, గిరిజన ప్రాంతాల్లో నివసించే నిరుపేద ప్రజలకు మెరుగైన, సులభతరమైన వైద్య సేవలను అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు. ఈ క్లినిక్‌ల ద్వారా ప్రజలకు ఆరోగ్య సమస్యలు రాకుండా నివారించవచ్చని, అదే సమయంలో ఆరోగ్య సంబంధిత అంశాలపై ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు వీలు కలుగుతుందని వారు భావిస్తున్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శాల నుంచి ఎందరో స్ఫూర్తి పొందుతున్నారని సీఎం చంద్రబాబు అన్నారు. సర్వేపల్లి జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు. విజయవాడలోని ఏ1 కన్వెన్షన్ హాల్‌లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథులుగా సీఎం చంద్రబాబు హాజరయ్యారు. టీచర్లందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు..ఇంటర్ చదువుతున్నప్పుడే పోటీ పరీక్షలకు ప్రిపేర్ చేసేలా విద్యార్థులను సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌కు సూచించారు. హాస్టళ్లతో విద్యాశాఖ సమన్వయం చేసుకుంటూ విద్యార్థులను పోటీ పరీక్షలకు ప్రిపేర్ చేయాలని ఆదేశించారు. ఇటీవల ఐఐటీలకు వెళ్లిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు తనను కలిశారని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదువుకునే విద్యార్థులను ప్రతిష్ఠాత్మక జాతీయ విద్యా సంస్థల్లో అడ్మిషన్లు సాధించేలా తీర్చిదిద్దాలని తెలిపారు.ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో ఆంధ్ర యూనివర్సిటీకి నాలుగో ర్యాంక్ రావడం శుభపరిణామమని హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటివి మరిన్ని రావాలని ఆకాంక్షిస్తున్నట్లు స్పష్టం చేశారు. పిల్లల్లో విజ్ఞాన జ్యోతులు వెలిగిస్తున్న వారందరికీ అభినందనలు తెలిపారు. అంకితభావంతో పనిచేస్తూ ముందుతరాలకు మార్గదర్శులు కావాలని టీచర్లకు సూచించారు. ఈ సమావేశంలో మంత్రులు నారా లోకేష్, సత్యకుమార్ యాదవ్, ప్రజా ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌లో మాజీ సీఎం కేసీఆరే సుప్రీం అని స్పష్టం చేశారు. ఎవరి విషయంలోనైనా తుది నిర్ణయం పార్టీదే అంటూ క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు.మాజీ మంత్రి హరీష్ రావు ప్రస్తుతం లండన్‌లో ఉన్నారు. తన కూతురి అడ్మిషన్ కోసం ఆయన లండన్ వెళ్లారు. ఈ సందర్భంగా లండన్‌లో బీఆర్ఎస్ నేతల మీట్ ది గ్రీట్ కార్యక్రమంలో హరీష్ రావు పాల్గొన్నారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ..'బీఆర్ఎస్‌లో మాజీ సీఎం కేసీఆరే సుప్రీం లీడర్. కలిసి పనిచేయడం, ప్రజలకు సేవ చేయడమే కేసీఆర్ మాకు నేర్పించారు. ఎవరి విషయంలోనైనా నిర్ణయం పార్టీదేనని తెలిపారు. ఇదే సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వంపైనా హరీశ్ రావు విమర్శలు చేశారు.మరోవైపు.. ఈ క్రమంలోనే అక్కడ మీడియా ఆయనను కవిత ఇష్యూపై ప్రశ్నించింది. కానీ, ఆయన సమాధానం చెప్పలేదు. ఇండియా వెళ్లిన తరువాతనే మాట్లాడతానని చెప్పినట్టు తెలిసింది. రేపు ఆయన ఇండియాకు రాబోతున్నట్టు సమాచారం. అనంతరం మీడియా సమావేశం నిర్వహిస్తే ఏం మాట్లాడుతారు అన్నది సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

## రైతుల సమస్యల్ని పరిష్కరించేలా చూడాలి

విజయనగరం, కడప, ఏలూరు, సత్యసాయి జిల్లాల కలెక్టర్లతో ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.యూరియా పంపిణీలో సమస్యలపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి సమస్యలు అధిగమించాలన్నారు. భవిష్యత్ అవసరాల కోసం రబీ సీజన్‌కు 9.5లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు ఇప్పటికే రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు.అధికారిక లెక్కలకు, గ్రౌండ్ లెవెల్‌లో ఉన్న యూరియా నిల్వలకు తేడా లేకుండా పర్యవేక్షించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఆయా జిల్లాల్లో ఉన్న యూరియా నిల్వల గురించిన వివరాలను అత్యవసరంగా అందజేయాలని కలెక్టర్లను కోరారు. కృష్ణా, బాపట్ల, కడప జిల్లాల్లో ఇబ్బందులు ఎక్కువగా వస్తున్నాయని వీటిపై త్వరితగతిన స్పందించి కలెక్టర్లు సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. గంగవరం, కాకినాడ పోర్టుల నుంచి రాష్ట్రానికి రావాల్సిన 53 వేల మెట్రిక్ టన్నుల యూరియా సకాలంలో రాష్ట్రానికి చేరుకునే విధంగా పోర్ట్ అధికారులు, రైల్వే అధికారులతో రాష్ట్ర అధికారులు సమన్వయం చేసుకొని అనుకున్న సమయానికి యూరియా అందే విధంగా సమన్వయం చేసుకోవాలని సూచించారు.పంట వేసేందుకు సరైన మోతాదులో యూరియా దొరకకపోవడంతో రైతులు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఉమ్మడి కృష్ణా, శ్రీకాకుళం, విజయనగరం, కడప, బాపట్ల, ఏలూరు, సత్యసాయి జిల్లాల కలెక్టర్లతో శుక్రవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.యూరియా కొరత కారణంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కలెక్టర్లు దృష్టి సారించి, సమస్యలకు పరిష్కారం చూపాలని ఆదేశించారు. అలాగే ప్రస్తుతం అధికారికంగా ఉన్న యూరియా లెక్కలకు, గ్రౌండ్ లెవల్లో ఉన్న నిల్వలకు ఉన్న తేడాను పర్యవేక్షించి, జిల్లాల వారిగా ఉన్న యూరియా నిల్వలకు సంబంధించిన వివరాలను వెంటనే అందజేయాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాల్లో పేర్కొన్నారు.అలాగే గంగవరం, కాకినాడ పోర్టుల నుంచి రావలసిన 53 వేల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి చేరుకునేలా పోర్టు, రైల్వే అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా కృష్ణా, బాపట్ల, కడప జిల్లాల్లో యూరియా కొరత ఎక్కువగా ఉందన్న మంత్రి.. ఆయా జిల్లాల కలెక్టర్లు దీనిపై స్పందించి రైతుల సమస్యల్ని పరిష్కరించేలా చూడాలని తెలిపారు. కాగా.. రాష్ట్రంలో భవిష్యత్ అవసరాల నిమిత్తం కేంద్రం తొమ్మిదిన్నర లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించిందని, రైతులు ఆందోళన చెందవద్దని మంత్రి సూచించారు.యూరియా కొరతపై ప్రశ్నించిన రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలానికి చెందిన రైతు లక్ష్మణ్ యాదవ్ ఇంటికి పోలీసులు వెళ్లడంపై ఎక్స్ వేదికగా ఇవాళ కవిత స్పందించారు. యూరియా కొరతపై ప్రశ్నించడమే నేరమా? ఇందిరమ్మ రాజ్యమంటే వేధింపులు, బెదిరింపులా అని నిలదీశారు. ఇందుకు సంబంధించిన వీడియోను షేర్ చేసిన ఎమ్మెల్సీ..కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గమిది అని మండిపడ్డారు. యూరియా కొరతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రైతు లక్ష్మణ్ యాదవ్ నిలదీశాడని పోలీసులు ఇంటికి వెళ్లి వేధింపులకు గురి చేశారు. కాంగ్రెస్ నాయకుడు ఫిర్యాదు చేయడమే ఆలస్యం అన్నట్టుగా పోలీసులు చట్టవ్యతిరేక చర్యలకు దిగుతున్నారు. ఇలాంటి దారుణాలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని హెచ్చరించారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర విమర్శలు గుప్పించారు. యూరియా గురించి ప్రశ్నిస్తున్న వారిని వేధిస్తున్నారని మండిపడ్డారు. యూరియా కొరతపై ప్రశ్నించడమే నేరమా? అని ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యమంటే వేధింపులు, బెదిరింపులా? అని అడిగారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో యూరియా కొరతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రైతు లక్ష్మణ్ యాదవ్ నిలదీశాడని పోలీసులు ఇంటికి వెళ్లి వేధింపులకు గురిచేశారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ నాయకుడు ఫిర్యాదు చేయడమే ఆలస్యం అన్నట్టుగా పోలీసులు చట్టవ్యతిరేక చర్యలకు దిగుతున్నారని విమర్శించారు. ఇలాంటి దారుణాలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని అన్నారు.

## 'ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్‌పరం చేసే నీచ చరిత్ర చంద్రబాబుది'

చంద్రబాబుకు తోడు ఎల్లోమీడియా తప్పుడు కథనాలు రాస్తున్నాయి. ప్రజారోగ్యాన్ని చంద్రబాబు అమ్మకానికి పెట్టారు. వైఎస్ జగన్ తీసుకొచ్చిన సంస్కరణలను చంద్రబాబు అమ్మేస్తున్నారు. మెడికల్ కాలేజీను చంద్రబాబు ప్రైవేట్‌పరం చేస్తున్నారు. మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేసే దరిద్రపు చరిత్ర చంద్రబాబుది. ప్రభుత్వ రంగ సంస్థల్ని మీ చేతిలో ఉంచుకుంటున్నారా? లేదంటే అమ్ముకుంటున్నారో చెప్పండి'అని ప్రశ్నించారు. గుంటూరు రూరల్ మండలం తురకపాలెం గ్రామంలో గడిచిన రెండు నెలలుగా జ్వరాల బారిన పడి దాదాపు 40 మందికి పైగా చనిపోయిన ఘటనపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ ఆదేశాలతో మాజీ మంత్రి, గుంటూరు జిల్లా వైఎస్సార్‌సీపీఅధ్యక్షులు అంబటి రాంబాబు నేతృత్వంలో వైయస్సార్సీపీకి చెందిన డాక్టర్లు, నాయకులతో కూడిన ప్రతినిధుల బృందం తురకపాలెం గ్రామాన్ని సందర్శించింది. గ్రామంలో మృతుల కుటుంబాలతో మాట్లాడి, మరణాలకు గల కారణాలపై వివరాలు సేకరించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. తాగునీరు కలుషితం అవ్వడం వల్లే గ్రామస్తులు అస్వస్తతకు గురై, మృత్యువాత పడుతున్నారని తమ ప్రాథమిక పరిశీలనలో తేలినట్లు వైఎస్సార్‌సీపీ వైద్య విభాగం ప్రతినిధులు తెలిపారు. నీరు కలుషితం అవుతోందని నెల రోజుల కిందటే వైఎస్సార్‌సీపీ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఏ మాత్రం పట్టించుకోలేదని పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణం గ్రామంలోని ప్రజలకు రక్తపరీక్షలు జరిపించాలని, అస్వస్తతకు గురైన వారికి గుంటూరు జీజీహెచ్‌లో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి, నిపుణులైన వైద్యులతో చికిత్స అందించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఇంకా ఎవరెవరు ఏం మాట్లాడారంటే...గుంటూరు రూరల్ మండలం తురకపాలెంలో రెండు నెలలుగా దాదాపు 40 మందికి పైగా జ్వరం బారిన పడి అకస్మాత్తుగా చనిపోతున్నారు. మృతుల్లో 27 ఏళ్ల నుంచి 45 ఏళ్ల వారు కూడా ఉండటం కలవరపరుస్తోంది. వైఎస్సార్‌సీపీ తరఫున మృతుల కుటుంబాలను సందర్శించి వారితో మాట్లాడటం జరిగింది. వైయస్సార్సీపీ తరఫున గ్రామాన్ని సందర్శించి దీనికి గల కారణాలపై అన్వేషణ చేస్తే గ్రామానికి సరైన మంచినీటి సదుపాయం లేదని అర్థమైంది. క్వారీ గుంతల్లో నుంచి పైపులైన్ ద్వారా ఓవర్ హెడ్ ట్యాంకుకి నీటిని సరఫరా చేస్తున్నారు. ఆ నీరు తాగిన వారే రోగాల బారిన పడి చనిపోతున్నట్టు ప్రాథమిక అంచనాకు వచ్చాం. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఇలాంటి పరిస్థితి లేదు. గుంటూరు నగరానికి ఈ గ్రామం నుంచి రోజూ 45 లక్షల నీరు వెళ్తున్నా, వీరికి మాత్రం సుంక్షితమైన మంచినీరు దొరకడం లేదు. మృతులకు చికిత్స చేసిన డాక్టర్లతో మాట్లాడితే మిలినియోసిస్ అనే కొత్త బ్యాక్టీరియా ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతోందని రిపోర్టులు ద్వారా తెలుస్తోందని చెప్పారు. అపరిశుభ్ర పరిసరాలు, వాతావరణం, తాగునీటి కారణంగానే ఈ బ్యాక్టీరియా వ్యాప్తి చెంది మరణాలు సంభవిస్తున్నట్టు స్పష్టంగా అర్థమైపోతోంది. తక్షణమే ప్రభుత్వం ఓవర్‌హెడ్ ట్యాంక్ నీటి సరఫరాను ఆపేసి సురక్షిత మంచినీటి సరఫరా చేయాలని వైఎస్సార్‌సీపీ తరఫున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఇక్కడున్న క్యాంపుల వల్ల గ్రామానికి ఎలాంటి ప్రయోజనం ఉండదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో పీహెచ్ సీ డాక్టర్లతో ఏం ప్రయోజనం ఉండదు. మెడికల్ కాలేజీ నుంచి జనరల్ మెడిసిన్, మైక్రోబయాలజీ డిపార్ట్‌మెంట్ల నుంచి స్పెషలిస్ట్ డాక్టర్లు రావాలి. గుంటూరు జనరల్ ఆస్పత్రిలో ఈ గ్రామస్తుల కోసం ప్రత్యేక వార్డును ఏర్పాటు చేయాలి. సాధారణ మందుల ద్వారా ఈ వ్యాధిని అరికట్టడం సాధ్యమయ్యే పనికాదు. బాధితులకు మంచి మందులు తెప్పించి అందించాలి. ఇన్ఫెక్షన్ రాకుండా గ్రామస్తులు కూడా కనీస జాగ్రత్తలు తీసుకోవాలి.

## బెంజ్ కారుపై, హవాయి చెప్పులపై ఒకే జీఎస్టీ వేయలేం కదా

దేశవ్యాప్తంగా 'ఒకే దేశం-ఒకే పన్ను' విధానాన్ని అమలు చేయడం ప్రస్తుత పరిస్థితుల్లో సాధ్యం కాదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. విలాసవంతమైన బెంజ్ కారుపై, సామాన్యుడు వాడే హవాయి చెప్పులపై ఒకే రకమైన పన్ను విధించడం ఎంతమాత్రం సమంజసం కాదని ఆమె తేల్చి చెప్పారు. దేశంలోని వివిధ ప్రాంతాల మధ్య ఆర్థిక అభివృద్ధిలో తీవ్ర అసమానతలు ఉన్నాయని, ఇలాంటి సమయంలో ఒకే పన్ను రేటును అమలు చేయడం ఆచరణ సాధ్యం కాదని ఆమె పేర్కొన్నారు.ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. జీఎస్టీని ప్రవేశపెట్టిన దివంగత నేత అరుణ్ జైట్లీతో తనకు జరిగిన సంభాషణను ఈ సందర్భంగా ఆమె గుర్తుచేసుకున్నారు. "బెంజ్ కారును, హవాయి చెప్పులను ఒకే గాటన కట్టి ఒకే పన్ను విధించగలమా? అని జైట్లీ గారు అనేవారు. బెంజ్ కారు కొనే వ్యక్తి ఎక్కువ పన్ను చెల్లించగలడు. కానీ, హవాయి చెప్పులు కొనే సామాన్యుడు అంత భారం మోయలేడు. అందుకే ప్రస్తుతానికి దేశంలో ఒకే జీఎస్టీ రేటు లేదు. అలా చేయడం అన్యాయం అవుతుంది" అని నిర్మల వివరించారు.దేశంలోని అన్ని ప్రాంతాలు సమానంగా ఆర్థిక అభివృద్ధి సాధించినప్పుడు మాత్రమే ఒకే పన్ను విధానం గురించి ఆలోచించగలమని ఆమె తెలిపారు. ప్రభుత్వం తగ్గించిన పన్నుల ప్రయోజనాలు పూర్తిగా వినియోగదారులకు చేరేలా కఠినమైన పర్యవేక్షణ ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు.ఇదే సమయంలో, పరిశ్రమ వర్గాల నుంచి డిమాండ్లు వస్తున్నప్పటికీ పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకువచ్చే ఆలోచన ప్రస్తుతానికి లేదని నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. అలాగే, రియల్ ఎస్టేట్ డెవలపర్లకు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) పునరుద్ధరించే ప్రణాళికలు కూడా లేవని ఆమె తేల్చి చెప్పారు. మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపు తెలంగాణ రాష్ట్రం వేగంగా అడుగులు వేస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ లో మోతిలాల్ ఓస్వాల్ ఎగ్జిక్యూటివ్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. యువ రాష్ట్రం ప్రపంచంతో పోటీపడుతోందని, రాష్ట్ర అభివృద్ధి కోసం ఐఎస్‌బీ విద్యార్థులు సహకరించాలని కోరారు. ప్రభుత్వం విద్యారంగంపై ఎవరూ ఊహించనిరీతిలో పెట్టుబడులు పెడుతుందని తెలిపారు. విద్యపై పెట్టుబడి రాష్ట్ర ప్రగతికి ఉపయోగపడుతుందని ప్రజా ప్రభుత్వం సంపూర్ణంగా విశ్వసిస్తుందని చెప్పారు.రాష్ట్ర విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను పూర్తి ఉచితంగా అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభిస్తున్నామని తెలిపారు. 25 ఎకరాల విస్తీర్ణంలో రూ.200 కోట్ల పెట్టుబడితో ఒక్కో పాఠశాల నిర్మిస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి 104 పాఠశాలల నిర్మాణం ప్రారంభించినట్లు వివరించారు. విద్యార్థులు కళాశాల విద్య పూర్తి చేసుకొని బయటకు వెళ్లగానే ఉద్యోగం పొందేలా స్కిల్ యూనివర్సిటీలో సిలబస్ రూపొందించి అమలు చేస్తున్నట్టు తెలిపారు. స్కిల్ యూనివర్సిటీలో సిలబస్ ఎలా ఉండాలి అనేది పారిశ్రామికవేత్తలతో మాట్లాడి రూపొందిస్తామని చెప్పారు.

## నియోజకవర్గంలోని బిసి హాస్టల్ ల స్థితిగతుల గురించి సమీక్ష..!

బీసీ వెల్ఫేర్ హాస్టల్ అడ్వైజరీ కమిటీ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే కాకర్ల..!



**వింజమూరు సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** వింజమూరు మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయం నందు బీసీ వెల్ఫేర్ హాస్టల్ డిపార్ట్మెంట్ అడ్వైజరీ కమిటీ అధికారుల తో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గం లోగల బీసీ హాస్టల్ ల స్థితిగతుల గురించి, విద్యార్థులకు ప్రభుత్వం నుండి అందుతున్న సదుపాయాల గురించి, మెరుగైన విద్య, భోజన మరియు వసతి సదుపాయాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో వింజమూరు బీసీ వెల్ఫేర్ హాస్టల్ నందు చదువుతున్న మన ప్రాంత విద్యార్థులు పదవ తరగతి నందు 600 మార్కులకు గాను 584 మార్కులను సాధించి జిల్లాలోనే మొదటి ర్యాంకును, ఇంటర్మీడియట్ నందు 1000 మార్కులకు గాను 962 మార్కులను సాధించి జిల్లాలోనే రెండవ ర్యాంకును సాధించారని అధికారులు ఉదయగిరి శాసనసభ్యులకు తెలియజేశారు.

## ప్రాణాలకు ముప్పు బోలగొండ రోడ్డు దయనీయ స్థితి



**రంపచోడవరం, సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** రంపచోడవరం మండలంలోని బోలగొండ పంచాయతీ పరిధిలోని పందిరిమామిడి %-% వైరామవరం రహదారి పూర్తిగా చిదిలమై, ప్రజల రాకపోకలకు తీవ్రమైన ఆటంకం కలుగుతోంది. ముఖ్యంగా ఉడుంగండి వద్ద రహదారి మొత్తం బీటలు వారిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వైరామవరం వైపు వెళ్లే బస్సులు, వాహనాలు నేరుగా ప్రయాణం చేయలేక తాళ్లపాలెం మీదుగా వాడపల్లి మార్గం అవలంబించాల్సి వస్తోంది. ఇక బోలగొండ గ్రామం చివరలోని కల్వర్టు వద్ద కోండకాలువ నీటి తాకిడికి పెద్ద గండికొట్టడంతో అక్కడ పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారింది. కల్వర్టు రోడ్డు మధ్యలో ఏర్పడిన రంధ్రం వలన వాహనాలు జారిపడే ప్రమాదం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల మాటల్లో "ప్రతిరోజూ ఈ మార్గంలో వందలాది మంది ప్రయాణిస్తున్నారు. చిన్న వాహనాలు, బైక్‌లు, పాదచారులు ఎప్పుడైనా ప్రమాదానికి గురయ్యే పరిస్థితి ఉంది. అధికారులు ఇప్పటికైనా స్పందించకపోతే ప్రాణ నష్టం తప్పదు అని వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు చెబుతున్నట్టు "చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకోవడం కన్నా ముందుగానే చర్యలు తీసుకోవాలి. ఇప్పుడే తక్షణంగా రోడ్డు మరమ్మత్తులు, కల్వర్టు పునర్నిర్మాణం చేపట్టకపోతే పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉంది" అని ప్రజలు పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

## చెరుకుపల్లి హైస్కూల్లో సంకల్ప మిషన్

సి డి పి ఓ ఎం అనసూయ





**చెరుకుపల్లి సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** చెరుకుపల్లి హైస్కూల్లో సంకల్ప మిషన్ క్రింద 6 /9 /2025 న ఆరోగ్యం గురించి పరిసరాల పరిశుభ్రత గురించి పోషక ఆహార అవగాహన గురించి వ్యక్తిగత పరిశుభ్రత గురించి ఆడపిల్లలకు శానిటరీ నా పిన్స్ యొక్క వాడుట మరియు ఎలా డిస్పోస్ గురించి అలాగే పిరియడ్స్ టైం లో కావాల్సిన జాగ్రత్తలను గురించి అమ్మాయిలు అబ్బాయిలకు పునరుత్పత్తి మరియు మినస్ట్రీవల్ హైజిన్ గురించి అవగాహన కల్పించడం అయినది ఇన్చార్జి హెచ్ఎం పి ముసలారెడ్డి ఎస్ కే బాజీ (ఎస్ ఏ) కే శాంత కుమారి (ఎస్ ఏ ) బి శ్రీనివాసరావు (ఎస్ ఏ) బి శ్యామల (ఏ ఎన్ ఎం) సూపర్వైజర్ ధనలక్ష్మి సూపర్వైజర్ గౌరీ తదితరులు పాల్గొన్నారు

## వినాయక చవితి నిమజ్జనం రోజు ప్రమాదానికి గురైన చిన్నారులను పరామర్శించిన మన్నేటి



**ఆత్మకూరు సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** ఉదయగిరి మండలం అప్పసముద్రం పంచాయతీ నందు గత శుక్రవారం వినాయక చవితి నిమర్జనం లో చోటు చేసుకొన్న బాణా సంచ పేలుడు ప్రమాదం లో గాయపడిన చిన్నారులను, ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రి లో ,నెల్లూరు నారాయణ హాస్పిటల్ లో చికిత్స తీసుకొంటున్న చిన్నారులను పరామర్శించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకట్ రెడ్డి చిన్నారులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పిస్తూ,వారికి అవసరమైన మెరుగయిన వైద్యం అందించడానికి అన్ని విధాలుగా తోడుంటానని తెలపటం జరిగింది. ప్రస్తుత వైద్య ఖర్చులకు ప్రతి పిల్లవాళ్లకి 15000 చొప్పున 5మంది పిల్లల కీ కలిపి 75000వారి కుటుంబ సభ్యులకు అందచేయటం జరిగింది.అదేవిధంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సహకారం తొ ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తామని , తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా తోడుంటుంది అని తెలియపరచటం జరిగింది. మునుముందు ఇటువంటి కార్యక్రమాలు జరగకుండా తగిన చర్యలు తీసుకొంటామని పేర్కొనటం జరిగింది

## ఉపాధ్యాయుల దినోత్సవం లో ముఖ్య అతిథిగా హాజరైన మన్నెటి



**ఉదయగిరి సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** వెంకట్రావుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాలలో "ఉపాధ్యాయ దినోత్సవ" కార్యక్రమాన్ని పాఠశాల ఆత్మీయ అతిథి.మన ఫౌండేషన్"" అధినేత మన్నేటి. వెంకటరెడ్డి , ప్రధానోపాధ్యాయులు చల్లా.వెంకటేశ్వర్లు.సీనియర్ ఉపాధ్యాయులు ఎం. బలరామయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం అయినది. ఇందులో భాగంగా మన భారతదేశ రెండవ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు అయిన సెప్టెంబర్ 5 న ఉపాధ్యాయులకు గౌరవించడం, మన సంప్రదాయమని, ఈరోజు ఉపాధ్యాయులు విద్యార్థుల మధ్య సంబంధాలను గుర్తుచేస్తూ విద్యార్థుల యొక్క అకాడమిక్, వ్యక్తిగత ఎదుగుదలకు, ఊఅధ్యాయుల నిస్వార్థ సేవ, కృషికి కృతజ్ఞతలు తెలియచేసారు. ఉపాధ్యాయ విద్యార్థి సంబంధాన్ని బలోపేతం చేయడం, విద్యార్థుల యొక్క ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు గుర్తించి, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ను తెలుయచేస్తు, పాఠశాల స్టాఫ్ యం.బలరామయ్య కె.శీనయ్య , షేక్.జమీర్ .వై.సరస్వతిని సన్మానించి, ఉపాధ్యాయులను అభినందించడమైనది.ఈ కార్యక్రమంలో స్టాఫ్ నెంబర్స్ పాల్గొన్నారు.

## ముసాయిదా ఓటర్ మరియు పోలింగ్ స్టేషన్ల జాబితా ప్రచురణ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ఎన్నిక సంఘం ఆదేశాల మేరకు శనివారం మండల పరిషత్ కార్యాలయ నోటీసు బోర్డుపై ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల ఓటర్ జాబితా మరియు పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాలను ప్రచురించినట్టు ఎంపిడివో ప్రవీణ్ కుమార్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంతో పాటుగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల నోటీసు బోర్డుపై కూడా ప్రచురించినట్టు తెలిపారు. ఇట్టి జాబితాపై అభ్యంతరాలు ఉంటే ఈనెల 8 వ తారీఖు వరకు తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ప్రవీణ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## కావూరు గ్రామంలో ఘనంగా నిర్వహించిన వినాయక చవితి వేడుకలు





**చెరుకుపల్లి సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** కావూరు గ్రామంలో అత్యంత ఘనంగా జరుగుతున్న విఘ్న గణేష్ నీ భక్తులు భక్తిశ్రద్ధలతో గణనాథుని విగ్రహాలను ప్రతిష్టించి పూజలు నిర్వహించారు ప్రతి వీధి ఉత్సాహపరితంగా మారింది చిన్న పెద్దలతో సంబంధం లేకుండా అందరూ ఒకేలాగా పాల్గొంటూ పండుగ వాతావరణాన్ని మరింత రంజింప చేశారు వీధులంతా విద్యుత్ దీపాలతో రంగురంగుల అలంకరణలతో ప్రకాశవంతంగా మారాయి సందర్భంగా కావూరు గ్రామ రాయల్ చౌదరి యూత్ ఆధ్వర్యంలో గ్రామమంతా ఇప్పుడు గణనాథుని నినాదాలతో మారు మ్రోగుతుంది పిల్లలు యువకులు మహిళలు అందరూ కలసికట్టుగా పాల్గొనడంతో పండుగ ఉత్సాహంమరింత పెరిగింది ప్రతి వీధిలో గణనాధుని ఆరాధన భక్తులను దర్శకులను ఆకట్టుకుంది ఈసారి చవితి వేడుకలు గ్రామంలో ప్రజలకు చిరస్మరణీయంగా నిలిచేలా నిర్వహించబడుతున్నాయని అన్నారు గ్రామ మండపంలో ప్రత్యేక గణనాధుని పూజలు నిర్వహించారు ఈ పూజలో గ్రామ ప్రజలు అందరూ కలసికట్టుగా పాల్గొని ఉండ్రాళ్ళు కుడుములు మరియు తినుబండరాలు నియమనిష్టలతో గణపతి కి సమర్పించారు 11 రోజులు భక్తిశ్రద్ధలతో నిర్వహించే వినాయక చవితి వేడుకలలో గణపతికి పలు ప్రత్యేక పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో రాయల్ చౌదరి యూత్ కుర్రాళ్ళు మరియు గట్టిపాటి వెంకట కృష్ణారావు తుమ్మల వెంకటరత్నం తుమ్మల శంకర్రావు సుఖవాసి వాసు మాస్టారు ఎలవర్తి సత్యనారాయణ గొట్టిపాటి వీరయ్య చౌదరి కొడాలి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## గోకవరం లో కంబాల విరాళాల జల్లు పందిరి రాట మహోత్సవంలో ప్రత్యేక ఆకర్షణ



కనకదుర్గమ్మ ఆలయంలో విజయదశమి ఉత్సవాలకు శుభారంభం



**గోకవరం, సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం గ్రామంలోని దేవిచౌక్ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం వద్ద దసరా నవరాత్రుల సందర్భంలో శుక్రవారం నిర్వహించిన పందిరి రాట ముహూర్తం మహోత్సవం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో పందిరి రాట వద్ద కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ కంబాల శ్రీనివాసరావు, "గత ఏడాది దసరా ఉత్సవాలకు సంబంధించి ఆలయ కమిటీకి సుమారు మూడు లక్షల రూపాయల అప్పు ఉందని సభ్యులు తన దృష్టికి తీసుకువచ్చారు. ఆ అప్పును తీర్చేందుకు నేను స్వయంగా ముందుకు వచ్చి, కమిటీకి మూడు లక్షల రూపాయల విరాళం అందజేస్తున్నాను" అని తెలిపారు. ఇదే వేళ, కంబాల మరొక సత్కార్యానికి శ్రీకారం చుట్టారు. సీతానగరం దుర్గభవానీ ఆటో ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 6న ఏర్పాటు చేసిన మహాగణపతి మండపం వద్ద జరగబోయే అన్న సమారాధన కార్యక్రమం కోసం 70,000 రూపాయల విరాళం చెక్కును ఆయన స్థానిక తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద యూనియన్ సభ్యులకు అందజేశారు. ఈ రెండు సందర్భాల్లోనూ ఆయన విరాళం అందించడంతో స్థానిక ప్రజలు, సేవకులు, యూనియన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమాల్లో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, ఆలయ కమిటీ పెద్దలు, సేవకులు, ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. కంబాల శ్రీనివాసరావు విరాళం సమాజహిత దృక్పథానికి నిదర్శనం గా నిలుస్తోంది. ఉత్సవాలు ఆర్థిక ఇబ్బందులు లేకుండా విజయవంతంగా కొనసాగాలనే సంకల్పంతో ముందుకు రావడం ఆయన విశిష్టతగా మారింది.

## ఉపాధి హామీ పథకంపై అవగాహన



**చెరుకుపల్లి సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** ఉపాధి హామీ పథకం శ్రామికుల హక్కులు రాజీలేని అంశాలు ఎంపిక చేయబడిన పనులు సామాజిక తనిఖీ గురించి చెరుకుపల్లి మండలం చెరుకుపల్లి గ్రామపంచాయతీలో సామాజిక తనిఖీ బృందం గ్రామసభ అవగాహన ర్యాలీని నిర్వహించారు పి ఆర్ ఏ మ్యాపు ద్వారా అవగాహన ర్యాలీ నిర్వహించారు ఎస్ఆర్పీలు ఏ విజయభాస్కర్ వి కనకారావు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని ప్రజల్లోకి మరింత లోతుగా తీసుకువెళ్లి వంద రోజులు పని కల్పించాలని జీవనోపాధిని మెరుగుపరుచుకోవాలని కూటమి ప్రభుత్వం అందిస్తున్న మద్దతును పెరిగిన వేతనాలను వివరించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి దేవరకొండ వాణి కూటమి నాయకులు మొహమాటం రాధాకృష్ణమూర్తి మొహమాటం పృథ్వీరాజ్ ఎంపీటీసీ శ్రీ నాగు నరసింహారావు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఎంపీ ఓ అరిగల మాలతి బి ఎఫ్ టి వేము విజయలక్ష్మి ఫీల్డ్ అసిస్టెంట్ వేము వరకుమార్ డి ఆర్ పి లు మరియు ఉపాధి శ్రామికులు తదితరులు పాల్గొన్నారు.

## అనంత మహిళా లోకం రండి కదలి రండి:తుల్జాపూర్ స్వప్న..సంగ తేజస్విని



**అనంతపురం ( ఏబీ నెట్వర్క్ ) సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 10 వ తేదీన సూపర్ సిక్స్ సూపర్ హిట్, కార్యక్రమానికి విచ్చేస్తున్న గౌ!! ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, యువగలం రథసారథి నారా లోకేష్.లి అనంతపురం అర్బన్ శాసనసభ్యులు దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ గారి ఆదేశాల మేరకు సభ విజయవంతంగా జరగాలని మొదటగా వినాయకుడి గుడిలో పూజలు నిర్వహించిబొట్టు పెట్టి కార్యక్రమానికి తరలి రావాలని ప్రతి ఇంటికి ఆహ్వానం పలుకుతున్న రాష్ట్ర రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి లింగాయతుల చైర్మన్ తుల్జాపూర్ స్వప్న, రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి సంగ తేజస్విని, తెలుగు మహిళా నాయకురాలు దలవాయి భవాని 41,42,48 డివిజన్ నుండి పెద్ద ఎత్తున మహిళలు తరలి రావాలని ప్రతి ఇంటికి వెళ్లి ఆహ్వానం పలికిన రాష్ట్ర రజక సాధికార కమిటి సభ్యురాలు శోభ, తెలుగు మహిళ జిల్లా ప్రచార కార్యదర్శి కంతా దేవి, కార్యదర్శి మహేశ్వరి, వరాలమ్మ, వెంకటలక్ష్మీ, అశ్విని, శశికళ, అక్షిత, ఫరీద, మాధవి, కల్పన, గీత తెలుగు మహిళలు కోరడమైనది.

## కొత్తపల్లిలో ఘనంగా విఘ్నేశ్వర అన్నసంతర్పణ ఆటపాటలతో సందడి



**గోకవరం, సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం కొత్తపల్లి గ్రామంలో శనివారం రోజు భక్తి సంబరాలతో నిండిన వాతావరణం నెలకొంది. గ్రామంలోని రాజు గారి తోట సుబ్రహ్మణ్య స్వామి ఆలయ సమీపంలో స్థానికులు కలిసి శ్రీ విఘ్నేశ్వర అన్నసంతర్పణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. పిల్లలు, పెద్దలు, మహిళలు అందరూ పాల్గొని, సాంప్రదాయబద్ధంగా ఈ కార్యక్రమాన్ని ఆటపాటల మధ్య ఘనంగా జరిపారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి భక్తి భరిత వాతావరణంలో అన్నసంతర్పణలో పాల్గొనడం విశేషం. కార్యక్రమం సందర్భంగా ఆలయ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. స్థానిక యువతులు, యువకులు కలిసి పాటలు, నృత్యాలతో వేడుకను మరింత ఉత్సాహవంతంగా తీర్చిదిద్దారు. పెద్దలు, మహిళలు సమష్టిగా అన్నదానంలో భాగస్వాములై భక్తులకు, గ్రామస్తులకు అన్నప్రసాదం అందించారు. కార్యక్రమానికి హాజరైన ప్రజలు విఘ్నేశ్వరుడి కృపలభించాలని, గ్రామం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. సాంప్రదాయం, భక్తి, ఆనందం కలగలిపిన ఈ అన్నసంతర్పణ కొత్తపల్లి గ్రామానికి ప్రత్యేకతను చాటింది.

## ఏజెన్సీలో అక్రమ కట్టడాలపై రెవెన్యూ అధికారుల పక్షపాత వైఖరిపై మండిపడ్డ ఆదివాసి సంక్షేమ పరిషత్

ఏజెన్సీ అక్రమ కట్టడాల జాబితాలో బడా నాన్ ట్రైబల్స్ మాయం -పెద్దల కట్టడాలపై ఎందుకు మౌనం?"





**రంపచోడవరం నియోజకవర్గం, సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా గంగవరం మండలం రాజవరం గ్రామంలో శనివారం ఆదివాసి సంక్షేమ పరిషత్ (274/16) ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఏజెన్సీ ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ కట్టడాల తొలగింపు అంశంపై విస్తృత చర్చ జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను మాట్లాడుతూ, "అధికారులు తమకు నచ్చినట్టుగానే అక్రమ కట్టడాలు గుర్తిస్తున్నారు. చిన్నచిన్న నాన్ ట్రైబల్స్, అమాయక ఆదివాసీల కట్టడాలను మాత్రమే జాబితాలో చూపించి, బడా నాన్ ట్రైబల్స్ నిర్మించిన పెద్దఎత్తుని అక్రమ కట్టడాలను ఎంక్రోచ్మెంట్ లిస్ట్‌లో నమోదు చేయకపోవడం అత్యంత అన్యాయం" అని మండిపడ్డారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసి కూడా అమలు చేయకపోవడం, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్య వైఖరి వల్ల అక్రమ కట్టడాలు మరింత పెరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. ఆర్టీఐ ద్వారా సమాచారం కోరితే, కొన్ని గ్రామాల్లో వందలాది అక్రమ కట్టడాలు ఉన్నా కేవలం ఒకటి రెండు మాత్రమే చూపించడం, ఎక్కడా లేనట్టు కొన్ని చోట్ల చూపించడం రెవెన్యూ, సర్వేయర్లు, పంచాయతీ అధికారులు నాన్ ట్రైబల్స్‌తో కుమ్మక్కై చేస్తున్న తప్పుడు ప్రవర్తనకు నిదర్శనమని ఆయన తీవ్రంగా విమర్శించారు. కుంజ శ్రీను హెచ్చరిస్తూ, "ప్రభుత్వం, న్యాయస్థానం ఇచ్చిన స్పష్టమైన ఆదేశాలను అధికారులు పట్టించుకోకపోతే, ఆదివాసి సంక్షేమ పరిషత్ బలమైన ఉద్యమానికి దిగుతుంది. బడా నాన్ ట్రైబల్స్ అక్రమ కట్టడాలను కూడా తక్షణమే కూల్చి వేయాలి. లేకపోతే ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం" అని హెచ్చరించారు. అలాగే ఏజెన్సీ చట్టాలపై అవగాహన ఉన్న అధికారులను మాత్రమే నియమించాలని, చట్టాలు తెలియని అధికారుల వలన ఆదివాసీల హక్కులు రోజురోజుకు కోల్పోతున్నాయని, డబ్బు, రాజకీయ శక్తితో నాన్ ట్రైబల్స్ తమకు అనుకూలంగా అధికారులు పని చేయించుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి చోడి ప్రదీప్ కుమార్ దొర, డివిజన్ కోఆర్డినేటర్ పీట ప్రసాద్, మండల అధ్యక్షుడు కంగల అబ్బాయి దొర, నాయకులు చోడి ఏడుకొండల దొర, పండ రాంబాబు, ముర్రం బుచ్చన్న దొర, కంగాల వెంకట్రావు, చవలం వెంకన్న దొర, చిన్నాల దొర, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై దృష్టి సారించని పాలకులు, సమస్యల వలయంలో యాదగిరిగుట్ట పట్టణ కేంద్రం

సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు వైఫల్యం....

సిపిఎం ఆరోపణ...



**యాదగిరిగుట్ట సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం, పర్యాటక కేంద్రంగా గుర్తింపు పొందిన యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో సమస్యలు తీష్ట వేసి ఉన్నాయని సిపిఎం జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్, పట్టణ కార్యదర్శి నూకల భాస్కర్ రెడ్డి లు అన్నారు. శనివారం ఆడు వారు మున్సిపాలిటీ పరిధిలోని వివిధ కాలనీలలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై అధ్యయనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో పలు సమస్యలతో ప్రజల ఇబ్బందులు పడుతున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. పట్టణంలో అంతర్గత ముగ్గు కాలువల నిర్మాణం, విద్యుత్ వీధిలైట్లు, సిసి రోడ్లు, డంపింగ్ యార్డ్ వంటి అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను అనేకసార్లు పాలకవర్గం, అధికారుల దృష్టికి తీసుకు పోయినప్పటికీ ఇలాంటి స్పందన లేదని ఆరోపించారు. ప్రధాన రహదారి పక్కన గల పెద్ద మురుగు కాలువలోకి చెరువు అలుగు నీరు వెళ్లేందుకు నిర్మాణం చేశారని గుర్తు చేశారు. పట్టణంలోని వ్యర్థ జలాలు ఆ కాలువలోకి వెళ్లడం వలన, ఇరువైపుల నివాసం ఉంటున్న ప్రజలు, మురుగు కాలువ దుర్వాసన వలన రోగాల బారిన పడి, డెంగ్యూ, మలేరియా ఇలాంటి ప్రాణాంతక వ్యాధులతో లక్షలాది రూపాయలు వెచ్చించాల్సిన పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో స్థానిక ఎమ్మెల్యే పెద్దమోరిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తానని హామీ ఇచ్చి, రెండు సంవత్సరాల కాలంలో కేవలం ఒకేసారి శుభ్రం చేయించారని తెలిపారు. వెంటనే మురుగు కాలువను శుభ్రం చేయించి, ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని డిమాండ్ చేశారు. యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలో అనేక కాలనీలలో అంతర్గత మురుగు కాలువలు అస్తవ్యస్తంగా ఉన్నాయని చెప్పారు. పట్టణంలోని సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి, మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బండ్రెడ్డి ఈశ్వర్ రెడ్డి, ఎస్కే లతీఫ్, కాలనీవాసులు కల్పన, లత, సత్యనారాయణ, దివ్య, బాలమణి, బిక్షపతి, చంద్రకళ, భాగ్యలక్ష్మి, చంద్రమౌళి, అరుణ, శంకరమ్మ, స్వరూప, మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు....

అఖండ భూమి

ఆదివారం 07-09-2025

# తామరపల్లి పంచాయతి గోపవరం గ్రామంలో అభివృద్ధి పనులపై

# ఆది కరయోగి సభలో చర్చలు గ్రామ అవసరాలపై ఎంపీటీసీ వంశి కుంజం ఆవేదన








**రంపచోడవరం, సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం తామరపల్లి పంచాయతి పరిధిలోని గోపవరం గ్రామంలో ఆది కరయోగి కార్యక్రమం సర్పంచ్ మిర్తివాడ ఆనంద్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో ముసురుమిల్లి ఎంపీటీసీ సభ్యుడు వంశి కుంజం పాల్గొని గ్రామ అభివృద్ధి అంశాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోపవరం ఒకప్పుడు ప్రధానమంత్రి ఆదర్శ గ్రామంగా గుర్తింపు పొందిందని, కానీ ఇప్పటికీ ఆ నిధులతో ప్రాముఖ్యమైన అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల అభివృద్ధి పనులు కూడా 'నాడు%-%నేడు' పథకంలో సగం వరకు మాత్రమే పూర్తయ్యాయని, పాత భవనాల స్థానంలో కొత్త భవనాలు నిర్మించాల్సిన అవసరం ఉందని గుర్తుచేశారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన అంశాలపై ఆయన విపులంగా వివరించారు సీసీ రోడ్లు, డ్రైనేజి వ్యవస్థ అనేక ప్రాంతాల్లో అత్యవసరమని కొత్త నీటి ట్యాంక్ నిర్మించాల్సిన అవసరం ఉందని గృహ రహితులకు ఇళ్లు మంజూరు చేయాలని కమ్యూనిటీ హాల్, గోదాములు నిర్మించాలని అంగన్వాడీ సగంలో ఆగిపోయిన పనులను వెంటనే పూర్తి చేయాలని మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గ్రామంలో జీడిపప్పు ప్రాసెసింగ్ యూనిట్ లేదా పేపర్ ప్లేట్ల తయారీ యూనిట్ ఏర్పాటు చేస్తే ఆర్థికంగా ఉపయోగం కలుగుతుందని సూచించారు. అదేవిధంగా యువత కోసం వాలీబాల్ కోర్ట్ నిర్మాణం చేపట్టాలని కోరారు. తరువాత డిప్యూటీ ఎంపీడీఓ రాజబాబు స్వయంగా పాఠశాల, అంగన్వాడీ, రహదారులు, డ్రైనేజిల స్థితిగతులను పరిశీలించారు. ఈ సమావేశంలో వార్డు సభ్యులు గంగా, బాపన్నమ్మ, పిసా కార్యదర్శి బందం రవి, ఇంచార్జి పంచాయతి కార్యదర్శి ఫాండు, మాజీ సర్పంచ్ బాపిరాజు, మాజీ ఎంపీటీసీ సభ్యులు తురసం వీరయమ్మ, ఆనంద్రావు, అబ్బులు, పిసా కార్యదర్శి నరసరెడ్డి, ఉపాధ్యక్షుడు వేమన్న తదితరులు పాల్గొన్నారు.

# అరకులో పర్యటించిన గిరిజన శాఖ మంత్రి

-రైతులతో కాఫీ తోటలు పరిశీలన.

నష్ట పోయిన ప్రతి కుటుంబానికి సాయం అందిస్తాం -

-మంత్రి గుమ్మడి సంధ్యారాణి.



**అరకులోయ, సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** అరకువాలీ మండలంలో, చినలబుడు పంచాయితీ పకన కుడి గ్రామంలో, బెర్రీ బొరర్ పురుగు సోకిన కాఫీ పంటలను పరిశీలించిన ఆంధ్రప్రదేశ్ గిరిజన, సంక్షేమ,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు మేరకు కాఫీ రైతులను కలిసి బెర్రీ బొరర్ పురుగులు సోకి కాఫీ పంటలు నష్ట పోయిన రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ... కాఫీ పంట నష్టపోయిన ప్రతి రైతుకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తుందని ఎవరు ఆందోళన చెందవద్దని రైతులకు భరోసా ఇచ్చారు, బెర్రీ బొరర్ పురుగు నివారణకి చర్యలు చేపడతామని మళ్లీ ఇటువంటి పునరుతం కాకుండా చర్యలు తీసుకుంటామని బెర్రీ బోరార్ వ్యాధి నివారించేందుకు కాఫీ పరిశోధకులు ద్వారా నివారణ చర్యలు తెలుసుకోవడం జరిగిందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని మొక్కలు చనిపోతే ప్రభుత్వం నుంచి కొత్త మొక్కలు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని దేశ విదేశాలలో అరకు కాఫీకి ఎంతో ప్రత్యేక పేరుపొందిందని అటువంటి కాఫీ గింజలు పురుగు పట్టడం పై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చర్యలు తీసుకుంటారని పూర్తిస్థాయిలో రైతులకు అన్ని విధాల ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆమె పకనకుడి కాఫీ రైతులకు హామీ ఇచ్చారు.సుమారు 80 ఎకరాల కాఫీ తోటలు నష్టపోవడం రైతులకు తీరని లోటు అని అన్ని విధాలుగా రైతులకు మేము అండగా ఉంటామని ఆమె అన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికార పర్యటన భాగంగా నూతనంగా రేషన్ కార్డులను స్మార్ట్ కార్డుగా రూపొందించిన కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నన్నారు. కొంతమంది లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు పంపిణీ చేశారు గిరి ప్రాంతాలలో కాఫీ తోటలకు ముఖ్యమంత్రి అభివృద్ధి బాటలోలో నడిచేందుకు అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నారని అలాగే ప్రతి గ్రామంలో డోలి మోతలు లేకుండా తారు రోడ్లు నిర్మించేందుకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కొన్ని కోట్లు నిధులు విడుదల చేశారని కూటమీ ప్రభుత్వంతో గిరిజనులకు అన్ని విధాల మేలే జరుగుతుందని సమావేశంలో ఆమె తెలిపారు. అరకు వేలి మండలం కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో రేషన్ కార్డుల పంపిణీ మంత్రి చేతుల మీదగా అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి అల్లూరు జిల్లా కలెక్టర్,రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, అరకు ఇన్చార్జి సివేరి దొ న్నదొర, పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అల్లూరు జిల్లా కలెక్టర్ కేఎస్ దినేష్ కుమార్ ఇన్చార్జి పిఓ, అభిషేక్ గౌడ్ సబ్ కలెక్టర్ సూర్య మాన్ పటేల్,టిడిపి, బిజెపి, జనసేన, నాయకులు కార్యకర్తలు రేషన్ కార్డులు అభ్యర్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటం వారోత్సవాల, ప్రజా సదస్సును విజయవంతం చేయండి

అన్ని వర్గాల ప్రజలను కోరిన సిపిఎం నాయకులు....



**ఆలేరు సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ప్రజా సదస్సును సెప్టెంబర్ 9న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని దివ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్ చెప్పారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో ప్రజా సదస్సు సందర్భంగా ముద్రించిన కరపత్రాలను ఆయన పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం జాగీర్దారులకు, భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిన గెరిల్ల పోరాటం అని గుర్తు చేశారు. ఆ పోరాటంలో ప్రజలను ఐక్యం చేసి 3000 గ్రామాలను విముక్తి చేసి, పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన మహోన్నతమైన సాయుధ పోరాటం అని చెప్పారు. తెలంగాణ సాయుధ పోరాట కాలంలో భూస్వాములకు, జాగిర్దారులకు అనుకూలంగా పనిచేసి, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి వ్యతిరేకంగా పనిచేసిన నాటి ఆర్ఎస్ఎస్, బిజెపి పార్టీలో నేడు ఓట్ల కోసం కులాలకు, మతాలకు అతీతంగా జరిగిన మహత్తర తెలంగాణ సాయుధ పోరాటాన్ని మతాల మధ్య ఘర్షణగా చిత్రీకరించేందుకు కుట్రలు చేస్తున్నారని మనిపడ్డారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ కుట్రపూరిత విధానాలను ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. వాస్తవాలను వక్రీకరిస్తున్న బిజెపి దుష్టచారాన్ని తిప్పి కొట్టి, తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిని ప్రజల మధ్యకు తీసుకువెళ్లడం కోసమే సిపిఎం ఆధ్వర్యంలో సెప్టెంబర్ తొమ్మిదిన తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల, ప్రజా సదస్సు నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు, రాజకీయాలకు అతీతంగా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మొరిగాడి రమేష్, ఘనగాని మల్లేశం, మొరిగాడి అశోక్, అంజయ్య, ఎండి ఖలీల్, ఎండి మతిన్, ఘనగాని రాజు, మొరిగాడి లక్ష్మణ్, బర్ల సిద్దులు, ఎర్ర రాజు, కాసుల నరేష్, తదితరులు పాల్గొన్నారు....

# ప్రజా సమస్యలను పరిష్కరించాలి



నాకిరిపేట పంచాయతీ పరిధిలో మురుగు కాలువలు, రోడ్ల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది....

**బూర్గంపాడు సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలంలోని నాకిరిపేట గ్రామపంచాయతీ పరిధిలో మౌలిక సమస్యలు అస్తవ్యస్తంగా తయారై, ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం నాడు ఆయన సిపిఎం పార్టీ నాయకులతో కలిసి గ్రామంలోని సమస్యలను ప్రజల నుండి సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని సమస్యల పరిష్కారం కోసం అనేకసార్లు అధికారులకు విన్నవించిన ఎలాంటి ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం నీళ్లు రోడ్డుపైనే నిలవడం వలన రోడ్ల వ్యవస్థ అత్యంత దారుణంగా తయారయ్యిందని ఆరోపించారు. మురుగు కాలువల వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో గ్రామంలోని మురుగునీరు, ఎక్కడికక్కడే మడుగుల మయమై నిలిచిపోతున్నాయని చెప్పారు. ఇటీవల కురిసిన వర్షాలకు, గ్రామంలోని మురుగునీరు నిలవడంతో దోమలు, క్రిమి కీటకాలు ఆ నీటిలో నిలిచి ప్రజలపై స్వైర విహారం చేస్తున్నాయని అన్నారు. సీజనల్ వ్యాధులు అయిన డెంగ్యూ, మలేరియా లాంటి విష జ్వరాలతో ప్రజలు లక్షలాది రూపాయలను హాస్పటల్కు చెల్లించాల్సిన పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో సీజనల్ వ్యాధుల నివారణ కోసం కనీసం బ్లీచింగ్ పౌడర్, దోమల నివారణ పిచికారి సైతం చేయకపోవడంతో ప్రజల ఇబ్బందులు మరింత పెరుగుతున్నాయని అన్నారు. వెంటనే గ్రామంలో దోమలు, క్రిమి కీటకాలు నిల్వ ఉండకుండా ఉండేందుకు మురుగు కాల్వల వ్యవస్థను క్రమబద్ధీకరించి, రోడ్ల వ్యవస్థను సరిచేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బుర్ర వెంకన్న, నాయకులు బానోతు నరేష్, రావుజి, తేజావత్ లక్ష్మణ్, బానోతు సంధ్య, సలీం, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

# ఈనెల 15న కామారెడ్డి పట్టణంలో బహిరంగ సభ

సభ ఏర్పాట్లపై సమావేశమైన కాంగ్రెస్ పార్టీ మంత్రులు, ప్రభుత్వ సలహాదారు

నేడు కామారెడ్డి లో ముఖ్య కార్యకర్తల ఉమావేశం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 15 న కామారెడ్డి పట్టణంలో బహిరంగ సభ ఏర్పాట్లు పై ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ ( హైదరాబాద్లోని ) నివాసంలో బహిరంగ సభ సన్నాహక సమావేశంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి సుధాకర్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఇన్చార్జ్ మంత్రి సీతక్క, సమావేశమయ్యారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి వేదికగా అప్పటి పిసిసి అధ్యక్షులు, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకటించిన వేదిక పైనే, అసెంబ్లీలో తీర్మానం చేసి దాన్ని అమలు చేసుకునీ సంబరాలు చేసుకుంటూ ఏర్పాటు చేసే పై సమీక్ష నిర్వహించుకున్నారు. నేడు 7-9-25 నాడు కామారెడ్డి పట్టణంలో ఇన్చార్జి మంత్రి సీతక్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కామారెడ్డి పట్టణంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నారు. బహిరంగ సభలో పాల్గొననున్న రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, కేసి వేణుగోపాల్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధిరామయ్య, జాతీయ రాష్ట్ర నాయకులు పాల్గొనే అవకాశం ఉంది. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో హామీ ఇచ్చిన విధంగా 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడానికి శాసనసభ సమావేశాల్లో బిల్లు పై ఏకగ్రీవ తీర్మానం చేసి గవర్నర్ కు పంపించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బలహీన వర్గాల సోదరులు ఆశలు నెరవేరుస్తూ ఎన్నికల్లో వారికి 42 శాతం రిజర్వేషన్ తో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ ప్రజలు పెట్టుకున్న నమ్మకం నిలుపుకుంది. నాడు కులగనన సర్వే జరుగుతుంటే, బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు తమ వివరాలు ఇవ్వద్దని బహిరంగంగా పిలుపునిచ్చారు. వివరాలను ఎలా ఇస్తాం? ఎవరికి పడితే వారికి ఎలా ఇస్తాం? అంటూ మాట్లాడారు. ప్రతిపక్ష నాయకులు ప్రజలను మిస్‌లీడ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా బలహీన వర్గాల సంఘాలు పిలిచి మరి బహిరంగ సభ పెట్టి సంబరాలు జరుపుకుంటాం అని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు అన్నారు.

# డీజే సౌండ్తో ప్రాణాలు పోతాయా..?

డీజేల దగ్గర డాన్స్ చేస్తున్నారా? జాగ్రత్త..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** ఇటీవల వయసుతో సంబంధం లేకుండా గుండెపోటు మరణాలు సంభవిస్తున్నాయి. తాజాగా అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 37 ఏళ్ల యువకుడు వినాయక నిమజ్జనంలో డీజే సౌండ్కు డాన్స్ చేస్తూ ఒక్కసారిగా కుప్పకూలాడు. ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. ఏ సంగీతమైనా నిర్దిష్ట పరిమితి దాటి ఫ్రీక్వెన్సీ పెంచితే గుండెపై హానికర ప్రభావం పడుతుందని పలు అధ్యయనాల్లోనూ తేలింది. డీజేల వద్ద డాన్సులు చేస్తూ చనిపోతున్న వీడియోలు వైరల్ అవుతున్నాయి. అయితే డీజే శబ్దాలతో గుండె కొట్టుకునే వేగం పెరుగుతుందని జర్మనీలోని ఓ వర్సిటీ అధ్యయనంలో తేలింది. బీపీ పెరిగి మెదడులోని నరాలు చిట్లి బ్రెయిన్ స్ట్రోక్తో చనిపోయే అవకాశమూ ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ప్రెగ్నెంట్లకు అబార్షన్ అయ్యే ప్రమాదమూ ఉందని, గర్భం దాల్చిన నాలుగో నెల నుంచి డీజే శబ్దాలకు దూరంగా ఉండాలని సూచించారు.

# గణేష్ ఉత్సవాలతో ప్రజల్లో ఆధ్యాత్మిక భావన పెరుగుతుంది

కులమత బేధాలు లేకుండా గత 10 సంవత్సరాల నుండి స్నేహితులతో కలిసి గణేష్ ఉత్సవ కమిటీ లో పాల్గొంటున్న GHMC కూకట్ పల్లి లో పని చేసుతున్నా SFA ఖాజా





**మేడ్చల్ జిల్లా జగదీర్ గుట్ట కూకట్ పల్లి సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** గణేష్ ఉత్సవా కమిటీ 35 బ్లాక్ వెంకటేశ్వర నగర్ జగదీర్ గుట్ట కూకట్ పల్లి ప్రజల్లో ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందిస్తాయని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్పొరేటర్ రోజా దేవి అన్నారు. గణేష్ ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి జగదీర్ గుట్ట GHMC మున్సిపాలిటీలోని పలు గణేష్ మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మాట్లాడారు. స్వామివారి ఉత్సవాలు హిందూ ధర్మానికి నిలువెత్తు నిదర్శనం అని, వచ్చినచోటకే మళ్లీ వెళ్తామనే నీతిని ఈ ఉత్సవాలు సూచిస్తాయని అభిప్రాయపడ్డారు. అన్ని వర్గాల ప్రజలు ఉత్సవాలలో పాల్గొనడం మన దేశ సంస్కృతికి సూచిక అని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు తమ ఇష్ట దైవాన్ని కొలిస్తే మనస్సు ప్రశాంతత ఉంటుందని, కుటుంబంలో శాంతి నెలకొంటుందని చెప్పారు. ఇందులో భాగంగానే జగదీర్ గుట్ట వెంకటేశ్వర నగర్ కాలనీ వాసులు పలు మండపాల లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు వినాయక కమిటీ అధ్యక్షులు అనిల్ గారు ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ గారు కోశాధికారి కిషోర్ గారు కార్యనిర్వాహక కార్యదర్శి ఖాజా గారు చంద్రమోహన్ గారు దయాసాగర్ గారు నరసింహారెడ్డి గారు లక్ష్మణ్ గారు శివసాగర్ ఆంజనేయులు గారు కమిటీ సభ్యులు వారందరూ జగదిరిగుట్ట వెంకటేశ్వర కాలనీ వాళ్లు అందరూ పాల్గొనడం జరిగింది

# బేతెస్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేయింట్ మదర్ థెరిసా సేవా అవార్డు ప్రధానోత్సవం

చైర్మన్ దుర్గం కరుణ శ్రీ కోశాధికారి దుర్గం ప్రభాకర్

రెవ పి. మార్క్, పి. అజయ్ కు ఘన సన్మానం




**సూర్యాపేట, సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** శాంతినగర్, సూర్యాపేట నందు భారత రత్న సేయింట్ మదర్ థెరిసా రాష్ట్ర అవార్డు ను వివిధ రంగాలలో ప్రముఖులకు సేవా అవార్డులను బేతెస్థ ఆధారము (ట్రస్ట్) ద్వారా చైర్మన్ దుర్గం కరుణ శ్రీ,ట్రస్ట్ కోశాధికారి దుర్గం ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి మీసాల సైదులు శాలువా, మెమంటో, సర్టిఫికెట్ లను 60 మంది కీ బహుకరించారు ఈ సందర్భంగా దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ వివిధ రంగాల్లో సామాజిక సేవలు అందించిన ప్రముకులకు బెతెస్త ఫౌండేషన్ ద్వారా శాలువాతో సత్కరించి మెమెంటో బహుకరించి సర్టిఫికెట్ ప్రధానం చేయడం అభినందనీయమని స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో ముందుండాలని పేద ప్రజలకు పలు రకాల సేవా కార్యక్రమాలు చేయాలని తెలియజేశారు అవార్డ్స్ పొందిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిధులుగా బిషప్ సి. హెచ్. సల్మాన్ రాజు, బిషప్ ముల్లంగి జాకబ్ రాజు,రెవ. డా. పి. జాన్ మార్క్, చార్లెట్ ఆనాధ పిల్లల ఆశ్రమం వ్యవస్థాపకులు బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు,రెవ పి. మార్క్, పి. అజయ్, దైవాసేవకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల8న అనంతగిరిలో అరకు ఎమ్మెల్యే పర్యటన.





**అనంతగిరి, సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** అరకులోయ శాసనసభ్యులు రేగం మత్స్యలింగం సెప్టెంబర్ 8 సోమవారం నాడు అనంతగిరి మండలంలో అనంతగిరి, కోనాపురం పంచాయతీలలో పర్యటించనున్నారు. అనంతగిరి మండల కేంద్రంలో మండల పరిషత్, ఎన్ఆర్ఈజీఎస్,జెడ్పి నిధులతో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ కేంద్రం -1ను ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ప్రారంభించి అనంతరం కోనాపురం పంచాయతీలో పర్యటిస్తారు. ఈ మేరకు మండలంలోని ఎంపీటీసీ సభ్యులు సర్పంచ్ లు,వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు పాల్గొనాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని ఎంపీపీ శెట్టి నీలవేణి, అనంతగిరి పార్టీ అధ్యక్షులు కొర్రా సూర్యనారాయణ, సర్పంచ్ గూబాయి అప్పలమ్మ లు కోరారు.

# వినాయక నిమజ్జనంలో అపశృతి..ట్రాలీ ఢీ నలుగురికి గాయాలు




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి మండలంలో గణేష్ నిమజ్జనంలో అపశృతి చోటుచేసుకుంది. గణపతి నిమజ్జనం కోసం ట్రాలీ ట్రాక్టర్ ను తీసుకెళ్తుండగా లారీ ఢీకొన్న ఘటనలో నలుగురికి గాయాలయ్యాయి. ఈ ఘటన కామారెడ్డి జాతీయ రహదారిపై క్యాసంపల్లి శివారులో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు, బాధితుల కథనం ప్రకారం.. దోమకొండకు చెందిన యువకులు రామారెడ్డి నుంచి గణపతి ట్రాలీని తీసుకుని వెళ్తున్నారు. ట్రాక్టర్ ఇంజన్ పై నలుగురు యువకులు కూర్చున్నారు. ట్రాలీ బైపాస్ రోడ్డుపై క్యాసంపల్లి శివారులోకి రాగానే వెనుక నుంచి వస్తున్న గుర్తు తెలియని లారీ... ట్రాక్టర్ ట్రాలీని ఢీకొంది. ఈ ఘటనలో ట్రాక్టర్ ఇంజన్ పై కూర్చున్న నలుగురికి గాయాలయ్యాయి. దోమకొండకు చెందిన సాయికుమార్, శ్రీధర్ లతో పాటు ట్రాక్టర్ నడుపుతున్న రాజయ్యకు గాయాలయ్యాయి. ఇందులో శ్రీధర్ పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ రిఫర్ చేసారు. మరొక యువకుడిని సైతం నిజామాబాద్ కు రిఫర్ చేసినట్టు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# గంగమ్మ తల్లి ఒడిలోకి చేరుకుంటున్న గణనాథుడు...

గణనాథుడిని చూడడానికి వచ్చి ప్రజలలో కలిసిపోయిన ముఖ్యమంత్రి రేవంత్



**హైదరాబాద్ సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** భాగ్యనగర్ ప్రజలు, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి 71 సంవత్సరాల పాటు ఖైరతాబాద్ గణేష్ ను నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు, అదే పద్ధతిలో ప్రతి సంవత్సరం భారీ ఎత్తున ఉత్సవ కమిటీ సిబ్బంది గణేష్ మహోత్సవ ఉత్సవాలను జరుపుతున్నారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు, ఆదివారం పౌర్ణమి చంద్రగ్రహణం ఉన్నందున శనివారం ఉదయం గణేష్ ను నిమజ్జనానికి లక్షలాదిమంది భక్తుల మధ్య స్వామివారు కదులుతున్నారు. శాంతి భద్రతల కోసం వేల మంది పోలీసులు ఆయనకు బందోబస్తు గా ఉన్నారు. ఆయనను దర్శించి తరించుకోవడానికి వివిధ జిల్లాల భక్తులు. ఆయన కోసం ప్రత్యేకంగా అన్ని చానల్లో వచ్చి స్వామివారి సాంప్రదాయ పద్ధతిలో పూజలు ఎలా నిర్వహిస్తారు అని ప్రాశస్త్యాన్ని వివరించారు, విఘ్నేశ్వరుడు చిన్నగా గంగమ్మ ఒడిలోకి చేరుకుంటున్నాడు , చేరుకోవడానికి ఆరు గంటల సమయం పట్టింది, క్రేన్లతో అతి చాకచక్యంగా భద్రత వలయాల మధ్య స్వామివారిని హుస్సేన్ సాగర్ లో స్వామివారిని నిమజ్జనం చేశారు.

# 35 కేజీల గంజాయి తో ముగ్గురు అరెస్టు



**జి.మాడుగుల, సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** గంజాయి రవాణాచేస్తున్న ముగ్గురిని శనివారం స్థానిక పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్సై షణ్ముఖరావు తెలిపిన వివరాల ప్రకారం పెద్ద లంక జంక్షన్ లో వాహనాలు తనికి చేస్తుండగా రెండు పల్సర్ బైక్ లతో తీసుకువస్తున్న గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీంతో ముగ్గురిని అరెస్ట్ చేసి, రెండు ద్విచక్ర వాహనాలు సీజ్ చేసినట్టు తెలిపారు.వీరి వద్ద నుండి ముప్పై ఐదు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని వీరి నుండి మూడు సెల్ ఫోన్ లు సీజ్ చేసినట్టు తెలిపారు. అరెస్ట్ చేసిన వారిని శనివారం కోర్టుకు తరలించినట్టు ఆయన తెలిపారు, ఈ కేసుతో సంబంధం ఉన్న మరో ఇద్దరిని త్వరలో పట్టుకుంటామని తెలిపారు.

# అనంతగిరి అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి -ఎంపిపి, శెట్టి నీలవేణి





**అనంతగిరి, సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** అనంతగిరి మండల ప్రజా పరిషత్ నూతన భవనం అభివృద్ధికి, మౌలిక వసతులు కల్పనకు జిల్లా పరిషత్ నుంచి ప్రత్యేక నిధులు కేటాయించాలని జిల్లా పరిషత్ సీఈఓ పోలినాయుడుని ఎంపీపీ నీలవేణి కోరారు. శనివారం జిల్లా పరిషత్ సీఈవో అనంతగిరి మండలప్రజా పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయం పనితీరు, రికార్డుల నిర్వహణను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ నీలవేణి జెడ్పిటిసి గంగరాజు, సీఈవో ని మర్యాదపూర్వకంగా కలిసి, మండల అభివృద్ధిపై చర్చించారు.నూతన ప్రణాళికలు తయారు చెయ్యాలని కోరారు. అనంతగిరి మండల ప్రజా పరిషత్ నూతన భవనానికి ప్రహరీగోడ చాలా అవసరమని, ప్రహరీ గోడ తోపాటు కార్యాలయంలో మరికొన్ని సౌకర్యాల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయించాలని ఎంపీపీ నీలవేణి వినతిపత్రం అందజేసి, కోరారు.సిఈఓపోలినాయుడు స్పందిస్తూ మండల పరిషత్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సోమల రూతు. జెడ్పిటిసి గంగరాజు ఎంపీడీవో ప్రభాకర్ రావు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

ఎమ్ ఎన్ డి కె. కరెస్పాండెంట్ వేముల వీరయ్య



**పుల్లలచెరువు సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పుల్లల చెరువు మండల కేంద్రంలోని ఎమ్ %డ% డీకే ఉన్నత పాఠశాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా భారత మాజీ రాష్ట్రపతి, తత్వవేత్త, మహనుభావుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను ఆ పాఠశాల కరెస్పాండెంట్ వేముల వీరయ్య ఘనంగా సత్కరించి, వారి అహర్నిశ సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, ఉపాధ్యాయుల పట్ల తమ గౌరవాన్ని వ్యక్తపరిచారు. అలాగే వేముల వీరయ్య మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయుడు, భారతదేశంలో గుర్తింపు పొందిన విద్యావేత్త, రాజకీయ వేత్త, తత్వవేత్త, రాజ నీతిజ్ఞుడనీ కొనియాడారు. భారతదేశానికి మొదటి ఉప రాష్ట్రపతి గా తర్వాత భారతదేశానికి రెండో రాష్ట్రపతిగా పనిచేశారన్నారు.ఈయన అత్యంత ప్రభావంతమైన విశిష్టమైన పండితులలో ఒకరిగా పరిగణించబడ్డారనీ తన జీవితంలో 1931 లో నైట్ హుడ్, 1954 లో భారతదేశ అత్యున్నత పురస్కారం భారతరత్న లభించిందన్నారు. 1962 నుండి భారతదేశంలో ఆయన పుట్టిన రోజున ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు అన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయు లకు పుష్పగుచ్చాలను అందజేసి ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# భక్తి మార్గంతోనే శాంతి సౌభ్రాతృత్వం



**సూర్యాపేట, సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** భక్తి మార్గం తోనే సమాజంలో శాంతి సౌభ్రాతృత్వం నెలకొంటుందని పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు గండురి కృపాకర్ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో 45 వ గణేష్ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినాయక చవితి వంటి పండుగలు మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయన్నారు. ఆది దేవుడిగా భావించే వినాయకుడి నవరాత్రి ఉత్సవాలు కులమతాలకు అతీతంగా జరుపుకోవడం అభినందనీయమని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఎంతో ఉత్సాహంగా గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనడం హర్షనీయమనీ అన్నారు. ప్రజలంతా సంపూర్ణ ఆరోగ్యం ఆయుష్షులతో ఉండాలని కోరారు. అనంతరం లడ్డు వేలంపాట, లక్కీ డ్రా కార్యక్రమం జరిగింది. 21 కేజీల లడ్డూ వేలం పాట జల్లిపల్లి కృష్ణ, నాగమణి, 20016లకు కైవసం చేసుకున్నారు. 11 కేజీల లక్కీ డ్రా లో శీలం నరసింహ, శ్రీలత గెలుపొందారు. మూడు కేజీల లడ్డును 12116లకు రాజపేట అవనిజ, భావన, శివ సాయి గెలుపొందారు. ఈ కార్యక్రమంలో గజానన్ కమిటీ సభ్యులు రత్నావతు ప్రశాంత్, మునగాల సంతోష్, మాధురి, గూడూరు రాజు, వెంకటేశ్వర్లు, శివ, రాకేష్, సంతోష్, వినయ్, మునగాల సంతోష్, మాధురి, శివ, ప్రశాంతి, రిషి, హర్షిత్, వర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# నాతవరం దళితవాడలో వినాయక నిమగ్న కార్యక్రమం



**అనకాపల్లి జిల్లా నాచవరం మండలం సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** నాతోర మండల కేంద్రంలో గల దళితవాడలో శ్రీశ్రీశ్రీ బాల వరసిద్ధి వినాయక నవరాత్రుల్లో భాగంగా తీసిన విఘ్నేశ్వర స్వామి వారి నిమగ్న కార్యక్రమాన్ని శనివారం దళిత కాలనీలో గల వినాయక కమిటీ సభ్యులు ఘనంగా ఊరేగిస్తూ ఊరేగిస్తూ ఊరేగిస్తూ లో ఊరేగిస్తూ ఊరేగిస్తూ లోనిర్వహించారు ముందుగా స్వామివారికి పూజలు అభిషేకం నిర్వహించి సాయంత్రం 6 గంటలకు పురవీధులు లోని ఊరేగిస్తూ సాంస్కృతిక ఆధునిక కార్యక్రమాలతో స్వామివారి ఊరేగింపు అనంతరం స్వామి వారి నిమగ్నకార్యం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వినాయక కమిటీ సభ్యులు మరియు గ్రామ ఉపసర్పంచ్ అప్పలరాజు పోలిరెడ్డి చినరాజు శెట్టి లక్ష్మణమూర్తి కాళ్ళ రమణ గ్రామంలో గల యువకులు మహిళలు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ప్రత్తిపాటి



**చిలకలూరిపేట సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వం నుంచి మంజూరైన సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కుల్ని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు శనివారం తన నివాసంలో లబ్ధిదారులకు అందచేశారు. వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ, వైద్యసేవల కోసం తగినంత ఆర్థిక సహాయం అందించాలని పలువురు తమ సమస్యలను ప్రభుత్వానికి తెలియచేశారు. వారి వినతులు పరిశీలించిన ప్రభుత్వం తాజాగా వారికి ఆర్థిక సహాయం అందిస్తూ చెక్కులు మంజూరుచేసింది. 45 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.24.76లక్షల విలువైన చెక్కుల్ని ప్రత్తిపాటి స్వయంగా అనారోగ్య బాధితులకు, వారి కుటుంబసభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, రూరల్ మండలం అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమలా రవి, యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు తుపాకుల అప్పారావు, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ హోదాలలో నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# ట్రాన్స్ఫార్మర్ అపహరించిన దుండగులు





నిమ్మకు నీరెత్తినట్లు ఉన్న అధికారులు

అయోమయంలో రైతులు

**పాతాళపల్లి సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** అనంతసాగరం మండలోని పాతాళ పల్లి గ్రామపంచాయతీ నందు వరి పొలాలలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ ని గత ఐదు రోజుల ముందు అపహ రించినవిషయం తెలిసినదే ఈ విషయమై రైతులు కాళ్లు అరిగేదాకా అధికారుల చుట్టూ తిరిగిన ఇప్పటికే ప్రయోజనం కనిపించడం లేదు కూటమి ప్రభుత్వంలో కూడా రైతుకు కష్టాలు తప్పడం లేదు అంటూ రైతులు ఆవేధన చెందుతున్నారు ఒకపక్క వరి పంట ఇప్పుడు గింజలు ఏర్పడే సమయం ఒకపక్క ట్రాన్స్ఫార్మర్ లేక నీళ్ళు లేక ఎలా సాగు చేయాలో తెలియక రైతుల అవస్థలు అంతా ఇంతా కాదు రైతు తన కష్టాన్ని పొలాన్ని నమ్ముకుని భార్యల మెడలో ఉన్న తాళిబొట్టును సైతం పెట్టుబడిగా పెట్టి ఇతరుల దగ్గర అప్పు చేసి ఎన్నో కష్టాలు పడి రాత్రి అనకా పగలనకా కాపలా కాశి దేశానికి అన్నం పెట్టే రైతు కష్టాలు ఈరోజు చెబితే తీరడం లేదు నేల మట్టి నుండి పంటను పండించి ప్రజల ఆకలి తీర్చే రైతు కష్టం ఈరోజు అధికారులకు కనబడకపోవడం బాధాకరం రైతు ఎంతో కష్టపడి భూమిని చదును చేసి పంట పండించి తన కష్టంతో ప్రజల ఆకలిని తీర్చి వాడు రైతు తనకు నష్టం వస్తే కన్నీళ్లు పెట్టుకుంటాడు తప్పా తాను పంట పండించకుండా ఉండలేడు ఇలాంటి మనసున్న మహారాజు రైతు ఇలా అన్నం పెట్టే రైతు చేత కన్నీళ్లు పెట్టిస్తున్న కరెంటు ఏఈ ఎన్నిసార్లు చెప్పినా విని విననట్టు వెళుతున్నాడని కావాలని ఆలస్యం చేస్తున్నాడని రైతులు ఆవేదన వ్యక్తం చెందుతున్నారు దేశానికి రైతు వెన్నెముక అంటారే కానీ అలాంటి పదానికి పాతాళపల్లి గ్రామం నందు జరుగుతున్న పరిణామాన్ని బట్టి ఏఈ చేస్తున్న ఆలస్యాన్ని చూస్తే భిన్నంగా ఉందని రైతులు వాపోతున్నారు ఇంకోపక్క ఎండాకాలం లాగా మండుతున్న భానుడు భగభగ తట్టుకోలేక వరిపంటకి నీరు లేక ఎక్కడ ఎండిపోతుందో నన్న భయాందోళనలో రైతులు దిగులు చెందుతున్నారు ఈ విషయమై అఖండ భూమి ప్రతినిధి ఏఈ ని వివరణ కోరగా కేసుకు సంబంధించి ఎఫ్ఐఆర్ ధ్రువ పత్రం వచ్చిన తరువాత సంబంధిత పై అధికారులకు తెలియపరిచి అధికారులు అప్రూవల్ ఇచ్చాక చూద్దాంలే అని మందకోడిగా సమాధానం చెప్పడం గమనార్హం కనుక పై.అధికారులు స్పందించి నిర్లక్ష్య వైఖరిని చూపుతున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు అప్పుల బారిన పడకుండా కాపాడాలని రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు

# విజయవాడ EX ఎంపీ ప్రజెంట్ తూర్పు mLA నీ కలిసిన ముటుకుల గద్దె యూత్



**పుల్లలచెరువు సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** విజయవాడ %జుశ% ఎంపీ గద్దె రామ్ మోహన్ నాయుడును పుల్లలచెరువు మండలంలోని ముటుకులకు చెందిన గద్దె యూత్ నాయకులు సొసైటీ డైరెక్టర్ గద్దె. వెంకటేశ్వర్లు, తెలుగు యువత నాయకులు నారాయణ తదితరులు విజయవాడలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ వ్యవహారాలను చర్చించుకున్నారు. ఆయన చిత్రపటాన్ని బహుకరించి అభిమానాన్ని చాటుకున్నారు. తమ అభిమాన నాయకున్ని కలవడం పట్ల గద్దె యూత్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# రైతులకు యూరియా పంపిణీ రంప సచివాలయం వద్ద ఘనంగా కార్యక్రమం



**రంపచోడవరం, సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం రంప గ్రామ సచివాలయం పరిధిలో ఈరోజు రైతుల సంక్షేమార్థం యూరియా ఎరువు బస్తాల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. వ్యవసాయానికి అనివార్యమైన ఎరువును సకాలంలో అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం తరఫున అందజేస్తున్న ఈ సహాయాన్ని రైతులు ఆనందంగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బంధం శ్రీదేవి, జెడ్పిటిసి పండా వెంకటలక్ష్మి, రంప సర్పంచ్ చదల దేవి, మర్రివాడ సర్పంచ్ కారం కుమారి, మాజీ సర్పంచ్ పండా రామకృష్ణ దొర, వైస్ సర్పంచ్ టోను, అలాగే గ్రామంలోని వార్డు సభ్యులు పాల్గొని రైతులకు బస్తాలను పంపిణీ చేశారు. రైతుల అవసరాలను గుర్తించి, వారికి సకాలంలో ఎరువులు అందించడం పట్ల నాయకులు సంతృప్తి వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా రైతులకు మరింత సహకారం అందించడానికి కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు.

# క్రీస్తు శేషులు అంకురెడ్డి జమేలు వర్ధంతి నిర్వహిస్తున్న జమ్మిలు సైన్యం



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం గ్రామానికి చెందిన క్రీస్తు శేషులు శ్రీ అంకం రెడ్డి జమీల్ వర్ధంతి సెప్టెంబర్ 7న ఘనంగా నిర్వహించడానికి జమీలు సైన్యం సభ్యులు నిర్ణయించుకొని ఆయన ఆత్మ శాంతి కోసం గ్రామంలో గల స్మశాన వాటికలో జంగిల్స్ ను పూర్తిగా తొలగించి శుభ్రం చేసి ఆయన పేరుట మొక్కలు నాటే కార్యక్రమం చేపడతామని తెలిపారు ఈ కార్యక్రమానికి గ్రామములో గల ప్రతి ఒక్కరు విచ్చేసి దిగ్విజయం చేయాలని సైన్యం సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని దిగ్విజయం చేయాలనే వాడు కోరారు

# వికసిత భారత్ లక్ష్యంగా ప్రధానమంత్రి అడుగులు



**ఆలేరు సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** వికసిత భారత లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపడుతున్న సంక్షేమ పథకాల వలన దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని బిజెపి పట్టణ అధ్యక్షులు నంద గంగేష్ అన్నారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని మధ్యతరగతి ప్రజలకు జీఎస్టీని తగ్గించి, మేలు చేసే సంస్కరణలు చేసిన ఆయన పరిపాలన గుణాన్ని కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయాల వలన దేశంలో పాలు, మందులు, టూత్ పేస్టులు, ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు, ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు భారీగా తగ్గనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శిలు సుంకరి సృజన్ కుమార్, ఎలుగల వెంకటేష్, జిల్లా కార్యదర్శి కృష్ణ, జిల్లా నాయకులు వద్దేమాన్ నరేందర్, సీనియర్ నాయకులు తునికి దశరథ, తోట మల్లయ్య, పాశికంటి సోమయ్య, పత్తి రాములు, కుడికాల మురళి, అయిలి సందీప్, పరమని స్వామి, కటకం వెంకటేష్, పూల హనుమంతు, తదితరులు పాల్గొన్నారు....

# భీంగల్ మండల కి శనివారం నాడు సందర్శించిన కీరవత్రి





**బాల్కొండ నియోజకవర్గం సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలంలో పలు గ్రామాలకు నష్టపోయిన పంటల కు పరిశీలించిన మక్కా జొన్న పంట వరి పంట పసుపు పంట వర్షాలకు పూర్తిగా నష్టం అయిందని బాధ్యతలు బాల్కొండ మాజీ ఎమ్మెల్యే టీజీఎండి సి చైర్మన్ ఈరవత్రి అనిల్ కి పంట నష్టం గురించి వివరాలు తెలిపారు భీంగల్ మండలం బడా భీంగల్ సికింద్రాబాద్, గొన్ గొప్పుల తదితర గ్రామాల్లో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు నష్టపోయిన పంటలను టీజీఎండిసి చైర్మన్ అనిల్ ఈరవత్రి శనివారం పరిశీలించారు. వరదలకు పంటలో వేసిన ఇసుక మెటాలను చూసి ఆయన రైతులతో మాట్లాడారు. ఇసుక మేటలను వెంటనే తొలగించే విధంగా చర్యలు తీసుకుంటామని అలాగే నష్టపోయిన పంటలకు పరిహారం అందేలా వ్యవసాయ మంత్రిగారితోని మాట్లాడి నష్టపోయిన పంటలకు పరిహారం చూస్తామని రైతులకు హామీ ఇచ్చారు. భీంగల్ కప్పల వాగుపై ఉన్న బ్రిడ్జ్ అలాగే భీంగల్ మధ్య గల ప్రధాన రోడ్డు పూర్తిగా కొట్టుకుపోవడం పై ఆయన మాట్లాడుతూ రోడ్డును వెంటనే పునరుద్ధరించేలా చూస్తామన్నారు. అలాగే ధ్వంసమైన బ్రిడ్జిని సరి చేసే విధంగా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇస్తామన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ అంజాగౌడ్ కుటుంబాన్ని ఆయన పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే బడా భీంగల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి రాగుల లింబాద్రి కంటికి శాస్త్ర చికిత్స చేయించుకున్నారు. తెలిసిన వెంటనే టీజీ ఎండిసి చైర్మన్ ఈరవత్రి అనిల్ రాగుల లింబాద్రి ఇంటికి వెళ్లి పాత జ్ఞాపకాలు గుర్తు చేశారు ఈరవత్రి అనిల్ మీకు ఏదైనా పని ఉంటే నేనున్నానని నాయకులకు కార్యకర్తలకు భరోసా ఇచ్చారు పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొదిరే స్వామి, జిల్లా కార్యదర్శి కుంట రమేష్ జై జై నర్సయ్య, గోపాల్ నాయక్, ఆరేపల్లి నాగేంద్ర, గట్టు సతీష్, మల్లేష్, పిట్ల శ్రీనివాస్, రాగుల మోహన్, సురేష్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి మురళి రాజీనామా



**ఆలేరు సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు చింతకింది మురళి బిఆర్ఎస్ పార్టీకి తన వ్యక్తిగత కారణాల వలన రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. శనివారం నాడు ఆయన ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు. తన రాజకీయ భవిష్యత్తును త్వరలోనే ప్రకటిస్తానని అన్నారు. చేనేత కార్మికుల ప్రయోజనాల కోసం తన అడుగులు వేస్తానని చెప్పారు. కాగా బిఆర్ఎస్ పట్టణ కమిటీ విస్తృతస్థాయి సమావేశం అనంతరం ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ పద్మశాలి చేనేత కళాకారులకోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన స్త్రిఫ్ట్ పథకం ద్వారా చేనేత కళాకారులకు రావలసిన లబ్ధిని చింతకింది మురళి బినామీల ద్వారా సుమారు 70 లక్షల రూపాయలను కాజేశాడని చేనేత కళాకారులు రాజకీయాలకు అతీతంగా తమ దృష్టికి తీసుకువచ్చిన విషయాన్ని మురళిని ప్రశ్నించగా ఆయన డొంక తిరుగుడు సమాధానం చెబుతూ, దాటవేత ధోరణి అవలంబిస్తున్నారని చెప్పారు. చేనేత కళాకారులు త్రిఫ్ట్ పథకంలో జరిగిన అన్యాయాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యల దృష్టికి సైతం తీసుకువెళ్లారని గుర్తు చేశారు. చిన్నప్పటికి అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. మురళి పై వచ్చిన ఆరోపణలను పార్టీ నాయకులు సమావేశంలో కులంకుశంగా చర్చించి, ఆయనను పార్టీ నుండి ఆరు సంవత్సరాల పాటు బహిష్కరిస్తున్నట్లు తీర్మానం చేశారని తెలిపారు. నేటి నుండి ఆయనకు పార్టీతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు పాశీకంటి శ్రీనివాస్, బేతి రాములు, ఆడెపు బాలస్వామి, చేనేత కళాకారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరతను నివారించి, రైతాంగానికి సరిపడా అందించాలి

సిపిఎం డిమాండ్...




**ఆలేరు సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో నెలకొన్న యూరియా కొరతను నివారించి, రైతాంగానికి సరిపడా యూరియాను అందించాలని సిపిఎం రాష్ట్ర నాయకులు కొండమడుగు నరసింహ డిమాండ్ చేశారు. శనివారం నాడు భువనగిరి మండల, పట్టణ సిపిఎం కమిటీల ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తాజా మాజీ చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి కి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు వర్షాకాలం పంటకు ముందే వివిధ రకాల ఎరువులను అవసరాలకు సరిపడా తెప్పించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. రైతాంగానికి సరిపడా ఎరువులను తెప్పించుకోవడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని ఆరోపించారు. భువనగిరి మండలం, పట్టణంలో 28 వేల ఎకరాల భూమికి భాను 21 వేల ఎకరాలలో వరి, ఇతర ఎనిమిది రకాల పంటలలో భాగమైన పత్తి, కంది పంటలను సాగు చేశారని తెలిపారు. ఈ సాగుచేసిన పంటలకు 2000 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమంటే నేటికీ 1400 మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే వచ్చిందని వివరించారు. మిగతా యూరియా ఎప్పుడు వస్తదో, రైతుల బాధలు ఎప్పుడు తీరుతాయో తెలియక రైతాంగం నిత్యం యూరియా కేంద్రాల వద్ద పడి కాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం నుండి యూరియా రాష్ట్రానికి తీసుకోవడంలో బిజెపి మంత్రులు, ఎంపీలు పూర్తిగా వైఫల్యం చెందారని ఆరోపించారు. ఎరువుల విక్రయాలకు కేంద్రాల ముందు గంటల తరబడి రైతులు యూరియా కోసం క్యూ లైన్ లో నిలబడి అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఇటీవల సామాజిక మాధ్యమాలలో యూరియా కోసం మహిళలు తగువులాడిన విషయం బాధాకరమని అన్నారు. మరికొన్నిచోట్ల చంటి పిల్ల తన్నులు తమ పిల్లలకు పాలు ఇస్తూ, క్యూలైన్లో నిలబడిన సంఘటన పాలక ప్రభుత్వాల అసమర్థతకు నిదర్శనమని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకారం ద్వారా అందించవలసిన యూరియా ప్రైవేట్ డీలర్లకు ఎలా వస్తుందని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. ప్రైవేటు డీలర్ ఒక్కొక్క యూరియా బస్తాపైన రెండు లేదా మూడు వందల రూపాయలకు పైగా అదనంగా తీసుకుంటూ రైతులను నిలువు దోపిడి చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే ప్రభుత్వం బ్లాక్ మార్కెట్ ను అరికట్టి, అధిక డబ్బులు వసూలు చేసిన డీలర్లపై చట్టపరమైన చర్యలు తీసుకొని, వారి లైసెన్సులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి సరిపడా యూనియన్ అందించకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు దయ్యాల నరసింహ, మాయ కృష్ణ, బోలగాని జయరాములు, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి బీర్లపల్లి ముత్యాలు, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు వనం రాజు, బందెల ఎల్లయ్య, కొండ అశోక్, నాయకులు పార్వతి బాలకృష్ణ, వల్దాస్ అంజయ్య, బస్వాపురం గ్రామ శాఖ కార్యదర్శి మచ్చ భాస్కర్, నందనం శాఖ కార్యదర్శి కొల్లూరి సిద్ధిరాజు, నాయకులు కొత్త లక్ష్మయ్య, వల్దాస్ వెంకటేష్, గాదె వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు....

# నష్టపోయిన వరి భూములకు పరిశీలిస్తున్న అధికారులు





ప్రతినిధి ముఖిద్ బాల్కొండ నియోజకవర్గం సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్): నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల్ బడా భీంగల్ గ్రామంలో శనివారం నాడు జిల్లా కలెక్టర్ మరియు పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు బడా భీంగల్ గ్రామంలో భారీ వర్షాలతో వరద తాకిడి మూలంగా వ్యవసాయ పొలాలలో ఇసుక మేటలు వేసి పంట నష్టం జరిగిన భూములను మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ సంతోష్ కుమార్ గారు మండల అగ్రికల్చర్ అధికారి లావణ్య గారు మరియు ఉపాధి హామీ ఎపిఓ జి నరసయ్య ఇంజనీరింగ్ కన్సల్టెంట్ పూర్ణచంద్ సంబంధిత పంచాయతీ కార్యదర్శి రజిత మరియు క్షేత్ర సహాయకులు శ్రీలత సందర్శించడం జరిగింది వరదకు నష్టపోయిన రైతన్న మాట్లాడుతూ వేసిన వరిపంట తేలింది ఇసుక పొలాలు ఇసుకతో నిండిపోయింది ఇసుక తీయాలంటే ప్రభుత్వము రైతులకు నష్టపరిహారం కింద ఆదుకోవాలని వేడుకుంటున్నాం నిండిన ఇసుక తీసి మళ్లీ దాంట్లో మట్టి నింపాలని డబ్బులు పెద్ద ఎత్తున ఖర్చు అవుతాయని వరి పంట రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు ప్రభుత్వం మాకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అభివృద్ధి అధికారి గంగుల సంతోష్ కుమార్ , మాట్లాడుతూ ఇసుక మేటలు వేసిన భూములలో ఉపాధి హామీ పథకంలో కూలీల ద్వారా తీయించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టనున్నది కావున ఇట్టి భూములను సందర్శించడం జరిగిందని తెలిపారు ప్రభుత్వ ఆదేశానుసారము అంచనాలు తయారు చేసి ఇసుకను తొలగించడం జరుగుతుందని తెలిపారు బడా భీంగల్ పెద్దమ్మకాడి తండా సికింద్రాపూర్ గోను గోపుల బెజ్జోరా ముచ్కూర్ గ్రామాలలో తీవ్రత ఎక్కువగా ఉందని భావించి వెంటనే అంచనాలు తయారు చేయాలని ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించినారు. ఇట్టి పనిని ఉపాధి హామీ కూలీల ద్వారా చేపడుతామని తెలిపినారు.. భీమ్గల్ ఎంపీడీవో రైతులకు భరోసా ఇచ్చారు

# అందరికీ ఆరోగ్యం.. అందరికీ సంక్షేమం..


# నిరంతర అభివృద్ధే కూటమిప్రభుత్వ లక్ష్యం : ప్రత్తిపాటి

- ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ ముఖ్యమంత్రి ప్రకటించిన ఉచిత ఆరోగ్యబీమాను అశ్రద్ధ చేయడంపై వైసీపీ అనుకూల మీడియా సిగ్గుపడాలి
- మానసిక, విపరీత పోకడలతో బాధపడుతూ ప్రభుత్వంపై విషం చిమ్ముతున్న వైసీపీ నేతలు ఉచిత ఆరోగ్య బీమాతో తమ జబ్బులు నయం చేసుకోవచ్చు

**చిలకలూరిపేట సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** 5 కోట్ల ప్రజల ఆరోగ్యరక్షణే ధ్యేయంగా ముఖ్యమంత్రి ప్రకటించిన ఉచిత ఆరోగ్య బీమా నిర్ణయంపై దేశవ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవతున్నాయి. మంచి ఆలోచనతో అందరికీ ఆరోగ్యం.. అందరికీ సంక్షేమం.. అంతిమంగా రాష్ట్రాభివృద్ధే తమ ధ్యేయమని కూటమిప్రభుత్వం తెలియచేసింది. తన రాష్ట్ర ప్రజలఆరోగ్య భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ మంచి నిర్ణయం వెలువరించిన ఏకైక నాయకుడిగా చంద్రబాబు నిలిచారు. అనారోగ్యసమస్యలు.. అంతుచిక్కని వ్యాధులతో ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శాశ్వత ముగింపు పలికారనే చెప్పాలి. రాష్ట్రంలోని 1.63కోట్ల కుటుంబాలకు ఉచిత ఆరోగ్య బీమా అందించాలన్న ప్రభుత్వ ఆలోచన గొప్ప స్ఫూర్తిదాయకం .. సదా ప్రశంసనీయం. రూ.2.5 లక్షల వరకు నగద రహిత ఉచిత వైద్యసేవలతో పేద, మధ్యతరగతి వర్గాలు ఎనలేని లబ్ధి పొందుతాయి, ఆరోగ్య సమస్యలకు వెచ్చించే డబ్బును ఆదాచేసుకోవడం ద్వారా, తమ కుటుంబాల బాగుకు అవసరమైన ఇతరత్రా ప్రయోజనాలు పొందుతాయి. ప్రభుత్వ నిర్ణయంతో మొత్తం 2,493 ఆసుపత్రులు, 31 సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో 3,257 వ్యాధులకు నాణ్యమైన వైద్యచికిత్సలు లభిస్తాయి. దానివల్ల అనారోగ్యసమస్యలతో బాధపడుతూ, ఎలా తమను, తమవాళ్లను రక్షించుకోవాలన్న ఆలోచనతో కుంగిపోతున్న లక్షల కుటుంబాలకు ఇకపై ఎలాంటి బెంగ, దిగులు ఉండదు.

**వైసీపీనేతలు ఉచిత ఆరోగ్య బీమాతో తమ జబ్బులు నయం చేసుకోవచ్చు.**

5 కోట్ల ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ముఖ్యమంత్రి ప్రకటించిన తాజానిర్ణయంపై దేశవ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. ఏపీ ప్రభుత్వ ఉచిత ఆరోగ్యబీమా అమలుపై క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి, తమ రాష్ట్రాల్లోనూ అమలుచేయాలన్న ఆలోచనలో అనేక రాష్ట్రాలున్నాయి. మానసిక, విపరీత పోకడలతో బాధపడుతూ, నిత్యం ప్రజాప్రభుత్వంపై విషం చిమ్ముతున్న వైసీపీనేతలు కూడా ఉచిత వైద్యసేవలతో తమ రుగ్మతలు నయం చేసుకోవచ్చు. ప్రభుత్వ పథకాల్లోని చిరు లోపాలను భూతద్దంలో చూపే వైసీపీ అనుకూల మీడియా ఉచిత ఆరోగ్య బీమా పథకం విశిష్టతను, దాని వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనాలను గుర్తించకపోవడం సిగ్గుచేటు." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.




# దేవాలయాల అభివృద్ధికి కూటమిప్రభుత్వం విశేష కృషిచేస్తోంది : ప్రత్తిపాటి

గత ప్రభుత్వం దేవాలయాలను, దేవుళ్లను కూడా తమస్వార్థ రాజకీయాలకు వాడుకొంది....

సీతారామస్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారోత్సవంలో మాజీమంత్రి ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** గత ప్రభుత్వం దేవాలయాలను, దేవుళ్లను కూడా తమ స్వార్థ రాజకీయాలకు వాడుకుందని, రథాలు తగలబెట్టి, విగ్రహాలు ధ్వంసం చేసిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, పవిత్రమైన తిరుమల క్షేత్రంపై కూడా విషప్రచారానికి పాల్పడిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. దేవుళ్లను అవమానించి, పవిత్రమైన సున్నితమైన అంశాలతో రాజకీయాలు చేసినందుకే గత ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు గట్టిగా బుద్ధిచెప్పారని ప్రత్తిపాటి చెప్పారు. పట్టణంలోని మెయిన్ బజార్ లో గల సీతారామస్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రత్తిపాటి.. మండలిలోని సభ్యుల్ని పేరుపేరునా అభినందించిన అనంతరం సభను ఉద్దేశించి మాట్లాడారు.

**పట్టణానికి గుండెకాయ సీతారామస్వామి దేవస్థానం..**

పట్టణంలోని సీతారామస్వామి దేవస్థానం అభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషించానని, తాను తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పుడు, ఆనాడు ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడి, రూ.45 లక్షల నిధులు సమకూర్చడం జరిగిందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. సీతారామస్వామి దేవస్థానం చిలకలూరిపేట పట్టణానికి గుండెకాయ వంటిదని, దేవాలయానికి ఉన్న విశిష్టత, ప్రాధాన్యతను అందరూ గుర్తించాలన్నారు. దేవాలయ అభివృద్ధికి అవసరమైన నిధులు అందించడానికి కూటమిప్రభుత్వం కూడా సిద్ధంగానే ఉందని ప్రత్తిపాటి చెప్పారు. ప్రధాన దేవాలయాల్లో ఇప్పటికే నిత్యాన్నదాన సేవను ప్రభుత్వం ప్రారంభించిందని, నియోజకవర్గంలోని ప్రధాన దేవాలయాలన్నింటినీ సీ.జీ.ఎఫ్ నిధులతో అభివృద్ధి చేస్తున్న ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. పురుషోత్తమ పట్నంలోని వేణుగోపాలస్వామి దేవాలయ అభివృద్ధికి రూ.1.30కోట్లు, తుర్లపాడులోని దేవాలయానికి రూ.కోటివరకు నిధులు తీసుకొచ్చానని ప్రత్తిపాటి తెలిపారు. ప్రభుత్వ అధీనంలో లేని దేవాలయాల అభివృద్ధికి కూడా నిధులు అందించిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. భక్తుల మనోభావాలు గౌరవించి, వారి ఆలోచనలకు అనుగుణంగా ఆలయాలను అభివృద్ధి చేస్తున్నకూటమిప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని ప్రత్తిపాటి కోరారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా తిరుమల క్షేత్రాన్ని కూటమిప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేసిందన్నారు. కమిటీ సభ్యులు చైర్మన్ గా గ్రంధి భాస్కర్, సభ్యులు యల్లంపల్లి శ్రీరాములు, అర్వపల్లి వీరాంజనేయులు, జరపాల మోతి భాయి, శనగవరపు గోపీనాథ్ శాస్త్రి, గుళ్ళ నాగలక్ష్మి, కోడూరి శ్రీనివాసరావు, దీవి మాధవ రామాచార్యులు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని,జనసేన ఇంచార్జి తోట రాజారమేష్,టీడీపీ పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, కార్యదర్శి మద్దుమలా రవి, బీజేపీ నాయకులు గట్టా హేమ, మల్లెల శివనాగేశ్వరరావు, కొత్త కుమారి, కనమర్లపూడి లక్ష్మీ తిరుమల, కూనల ప్రమీల, అమరా రమాదేవి, గుర్రం సాంబశివరావు, శ్రీనివాసా గుప్తా, చేవూరి కృష్ణమూర్తి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# మండల తెలుగు యువత అధ్యక్షులు మునగాల తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో



చామదల పంచాయతీలో వైసీపీకి గుడ్ బై చెప్పి..!

టిడిపి తీర్థం పుచ్చుకున్న 110 వైసీపీ కుటుంబాలు..

టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సమక్షంలో టిడిపిలో చేరిక..!

**జలదంకి సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** జలదంకి మండలం చామదల గ్రామ పంచాయతీ, వేణుగోపాలపురం గ్రామంలోని నాలుగైదు కుటుంబాల మినహాయించి, మిగిలిన రెండు వందల కుటుంబాలు జలదంకి మండల తెలుగు యువత అధ్యక్షులు మునగాల తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.. వింజమూరు లోని ఎస్వీఎస్ కళ్యాణమండపంలో శనివారం జరిగిన స్త్రీ శక్తి విజయోత్సవ సభలో చామదల పంచాయతీ, వేణు గోపాలపురం గ్రామం, మరియు ఎస్సీ కాలనీకి చెందిన.. 110 కుటుంబాలు, వైసీపీని వీడి తెలుగుదేశంలో చేరారు. వీరందరికీ, ఎమ్మెల్యే కాకర్ల సురేష్, టిడిపి జిల్లా అధ్యక్షులు, తెలుగుదేశం కండువాలు కప్పి, సాదరంగా ఆహ్వానించారు. ముఖ్య నాయకులైన కోట కోటిరెడ్డి, మాజీ ఎంపీటిసి వీ రమణయ్య, డి చెంచురామయ్య, పి వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, మరియు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ చేస్తున్న కృషికి ఆకర్షితులమై తెలుగుదేశం పార్టీలో చేరినట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. తెలుగుదేశం పార్టీలో చేరడం ఆనందంగా ఉందన్నారు... ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామి రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పొన్ను బోయిన చంచల బాబు యాదవ్, రాష్ట్ర కార్యదర్శులు, మన్నేటి వెంకటరెడ్డి, ఎల్ సి రమణారెడ్డి, మండల కన్వీనర్, గూడా నరసారెడ్డి, మధు మోహన్ రెడ్డి, ముఖ్య నాయకులు అభిమానులు తదితరులు ఉన్నారు...



## విద్యుత్ శాఖలో పదోన్నతి పొందిన వారికి శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అర్. అశోక్ కుమార్



**చిలకలూరిపేట సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** సబ్ డివిజన్ పరిధిలో చిలకలూరిపేట పట్టణంలోని ఒకటవ డివిజన్, రూరల్ పరిధిలోని గణపవరం సెక్షన్ లకు ఇప్పటివరకు జూనియర్ ఇంజనీర్లు ఇంచార్జి గా వ్యవహరించి. ఇప్పుడు కొత్తగా ఎపిసిపిడిసీఎల్ . కంపెనీ లో ఉన్న జూనియర్ ఇంజనీర్ లకు ఏఈ లుగా పదోన్నతి కల్పించటం జరిగింది. పదోన్నతి పొందిన వారు చిలకలూరిపేట పట్టణంలోని 1 వ డివిజన్ కు యన్. కమలాకర్, రూరల్ సెక్షన్ కు ఎండి, మోయిన్ పాషా, గణపవరం కు కే. కోటేశ్వరరావు నేడు బాధ్యతలు స్వీకరించినట్లూ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్ అశోక్ కుమార్ తెలిపారు. కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు..

## అంబరాన్నంటిన వినాయక నిమజ్జన ఊరేగింపు సంబరం...!



**కొయ్యూరు, అల్లూరి జిల్లా సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రంలో వినాయక నిమజ్జన ఊరేగింపుల సంబరాలు శనివారం అంబరాన్ని తాకాయి. ఈ ఏడాదికి వినాయక నిమజ్జన ఊరేగింపులకు చంద్రగ్రహణం కారణంగా 11వ రోజైన శనివారం చివరి రోజు కావడంతో కొయ్యూరు వాల్మీకి వీధి, అలాగే కొయ్యూరు రామాలయం వద్ద ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాల నిమజ్జన ఊరేగింపులను వేరువేరుగా ఆడంబరంగా నిర్వహించారు. వివిధ నృత్యాలు ,కోలాటాలతో ఆకర్షనీయంగా నిర్వహించిన ఈ నిమజ్జన ఊరేగింపులో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తిలకించారు. ఈ సందర్భంగా మండల కేంద్రం సందడి వాతావరణం నెలకొంది

# విద్యార్థులకు సర్వేపల్లి ఆదర్శం

ఘనంగా ఎఫ్ ఆర్ హై స్కూల్లో గురుపూజోత్సవం



**దేవనకొండ సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** నేటి విద్యార్థులు దివంగత భారత రాష్ట్రపతి శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ కృష్ణను ఆదర్శంగా తీసుకొని తమ విద్యాభ్యాసాన్ని కొనసాగించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి ఉచ్చేరప్ప కరస్పాండెంట్ రఘునాథ్ చెప్పారు మండల కేంద్రమైన దేవనకొండ ఎఫ్ఆర్ హైస్కూల్లో ఘనంగా గురుపూజోత్సవము నిర్వహించినట్లు కరస్పాండెంట్ రఘునాథ్ తెలిపారు ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉచ్చరప్ప అధ్యక్ష వహించారు ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ నేటి సమాజం సమాజంలో దివంగత సర్వేపల్లి రాధాకృష్ణన్ అబ్దుల్ కలాం వాళ్ల జీవిత అనుభవ గ్రంథాలను చదివి విద్యార్థులు ఆదర్శవంతంగా ఉండాలని వారు చెప్పారు ఎఫ్ ఆర్ స్కూల్ లో పనిచేస్తున్న 30 మంది ఉపాధ్యాయులను దుశ్శాలవాలతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించడం జరిగినట్లు వారు చెప్పారు ఈ సమావేశంలో ఉపాధ్యాయులు మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే క్రమశిక్షణతో వినయ విధేయతలతో ఎవరైతే విద్యను అభ్యసిస్తారో వారు ఉన్నత శిఖరాలను అందుకుంటారని ఉన్నత పదవులను అలంకరిస్తారని చెప్పారు ఈ సమావేశంలో ఉపాధ్యాయులు గోపాల్ షబానా శ్రావణి లక్ష్మి స్రవంతి రంగస్వామి హేమలత ఉషారాణి ఎస్ఎండి టభాష పరమేశు చంద్రకళ భవాని ఉమా లక్ష్మి శాంతి మహేశ్వరి జాహిద భారతి నాగవేణి బద్రునిస శాంతి తదితరులు పాల్గొన్నారు

# కాట్రేనికోన లడ్డూల వేలంపాట ద్వారా రూ.1.06లక్షల ఆదాయం



**కాట్రేనికోన సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** కాట్రేనికోన హైస్కూల్ రోడ్డులో వేంచేసి ఉన్న వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయంలో శనివారం గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలంపాటలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొదటి లడ్డును బొక్కా సింహగిరి రూ.27,000 కు దక్కించుకున్నారు. ఈ వేలంపాట ద్వారా ఆలయానికి రూ.1.06లక్షల ఆదాయం సమకూరినట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం ఆలయ అర్చకుడు కిరణ్ శర్మను సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొప్పిశెట్టి ఆనందరావు వైస్ చైర్మన్ పాలగుమ్మి రాంబాబు కార్యదర్శి వనచర్ల చిన్ని, శెట్టి బలిజ సంఘం ప్రెసిడెంట్ కొప్పిశెట్టి దుర్గాప్రసాద్, కార్యదర్శి దొమ్మేటి సత్యనారాయణ సంఘ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల పై మెప్మా సిబ్బంది తో సమీక్ష సమావేశం నిర్వహించిన మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళి క్రిష్ణ

ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని





**చిలకలూరిపేట సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్) :** స్థానిక పురపాలక సంఘం పరిధిలోని మునిసిపల్ కౌన్సిల్ హాల్ నందు మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళి క్రిష్ణ తో వివిధ ప్రభుత్వ పథకాల గురించి అవగహన మరియు మెప్మా సిబ్బంది, అర్ పి.ల పనితీరు పై సమీక్ష సమావేశం నిర్వహించటం జరిగింది..మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని టిడ్కో మరియు ఎస్.హెచ్.జి. మహిళలకు స్వయం ఉపాధి యూనిట్స్ నందు లోన్స్ మంజూరు చేసి వారి ఆర్థిక అభివృద్ధికి చేయూతనివ్వాలని తెలిపియున్నారు..అలాగే ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళి క్రిష్ణ మాట్లాడుతూ 3 కిలో వాట్స్ కలిగిన ఇంటి లబ్ధిదారులు అందరు ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం క్రింద ప్రతి ఇంటికి సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకొని ప్రభుత్వం వారు ఇచ్చే సబ్సిడీని పొంది ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అలాగే లైవ్లీహుడ్ క్రింద 217 వ్యాపార యూనిట్స్ టార్గెట్ ఇవ్వటం జరిగింది. కావున మహిళల నందు ఆసక్తి గల వారు మెప్మా అర్.పి. లు లేదా మెప్మా సిబ్బంది ద్వారా లోన్లకి దరఖాస్తు చేసుకోవలసినదిగా తెలియజేసారు.. వివిధ పథకాలపై అర్. పి లకు ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళి క్రిష్ణ అవగహన ఇవ్వటం జరిగింది.. ఈ కార్యక్రమంలో మెప్మా సి ఎమ్.ఎమ్.అరిఫా సుల్తానా, కమ్యూనిటీ ఆర్గనైజర్స్ మల్లి ఖార్జున రావు, శ్రీనివాసరావు,మరియు అర్. పి లు పాల్గొనటం జరిగింది..

## పారిశుధ్య పనులను పరిశీలించిన శానిటరీ ఇనస్పెక్టర్ సిహెచ్ రమణారావు






**చిలకలూరిపేట సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** స్థానిక పురపాలక సంఘం పరిధిలో ప్లాస్టిక్ కవర్ల వాడకం నిరోధానికి,పట్టణం నిత్యం పరిశుభ్రంగా ఉంచేందుకుగాను పారిశుధ్య కార్మికుల పనితీరును మెరుగుపరచడంపై చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ పీ. శ్రీ హరిబాబు ప్రత్యేకదృష్టి సారించాలని శానిటరీ ఇనస్పెక్టర్ లకు ఆదేశించారు. శనివారం ఉదయం 1వ డివిజన్ పరిధిలోని వి.డి.ఎస్. పాయింట్, ఆయిల్ మిల్ బజారు, బోసు రోడ్డు మెయిన్ రోడ్డు.చిల్లర కోట్ల బజార్. పద్మ శాలి పేట,ఎన్.అర్. టి.సెంటర్.పరిసరాల్లో చేపడుతున్న పారిశుధ్య పనులను 1వడివిజన్ శానిటరీ ఇనస్పెక్టర్ సిహెచ్ రమణారావు పరిశీలించారు.ముందుగా ప్లాస్టిక్ కవర్లు వాడుతున్నారన్న సమాచారంతో వివిధ హెూటల్స్ టిఫిన్ బండ్లు వద్ద సచివాలయ శానిటేషన్ సెక్రటరీలు, శానిటేషన్ మేస్త్రుల్లతో కలిసి తనిఖీలు నిర్వహించారు తనిఖీల్లో పలు టిఫిన్ బండ్ల వద్ద ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకుని అపరాధ రుసుము విధించారు , ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేసి ప్లాస్టిక్ కవర్లు అమ్ముతున్న వ్యాపారస్తుల విషయంలో మరో మారు ప్రత్యేక డ్రైవ్ చేపట్టవలసిన అవసక్యత ఉందని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ పీ శ్రీహరిబాబు ఆదేశాల మేరకు పారిశుధ్య పనులలో ఎటువంటి అలసత్వం, లోపాలు లేకుండా నిత్యం విధులు నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## గిరిజన యువత వృత్తి శిక్షణ ఉద్యోగావకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** విశాఖ పోర్ట్ అథార్టీ ఆధ్వర్యంలో స్కిల్ డవలప్మెంట్ ప్రోగ్రాం ద్వారా అల్లూరి జిల్లా పాడేరులో నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించడానికి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ మరియూ ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగ యువతి యువకుల కోసం ఉచిత వసతి సౌకర్యం తో కూడిన ప్లెస్మెంట్ కు ప్రాధాన్యత ఇవ్వబడిన నైపుణ్యత గల శిక్షణ కల్పించనున్నట్లు తెలిపారు.వీటిలో వెర్ హౌస్ ఎగ్జిక్యూటివ్, ఇన్వేంటరీ క్లర్క్, వెల్డర్, ఎలక్ట్రీషియన్ వంటి వాటికి పాడేరు లో రెండు నెలలు పాటు ఉచిత శిక్షణ కల్పించి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు సి ఐ తెలిపారు. శిక్షణ కాలమందు 2నెలలు నెలకు సగటు జీతం గా రూ.16,500 రూపాయిలు ఇస్తున్నట్టు తెలిపారు. ఇందుకు గాను 10వ తరగతి, ఇంటర్, ఆ పై డిగ్రీ ఉన్నా సరిపోతుందనీ తెలిపారు.ఈ ఉచిత ఉద్యోగ అసిస్టెంట్ రెసిడెన్సియల్ శిక్షణ ప్రోగ్రామ్ ద్వారా నిరుద్యోగ యువకులు కోసం పోలీస్ శాఖ ద్వారా ఈ సౌకార్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. పాడేరు, విశాఖ లో ఈ శిక్షణ కపిస్తారన్నారు. శిక్షణ నమోదు కార్యక్రమం ఈ నెల 12తేదీన పాడేరు లో నిర్వహిస్తున్నట్టు సి ఐ తెలిపారు. ఈ నాలుగు కోర్స్ ల్లో శిక్షణ పొంది ఉద్యోగ అవకాశాలు మెరుగుపర్చుకొనేందుకు ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువకులు ఈ సదావకాశాన్ని సాధ్వియోగపర్చుకోవాలని కొయ్యూరు సర్కిల్ ఇనస్పెక్టర్ బి. శ్రీనివాసరావు తెలియజేసారు.

అఖండ భూమి
ఆదివారం 07-09-2025

# హైడ్రో పవర్ ప్రాజెక్టుపై ఆందోళన ఒద్దు.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళతా,

జనసేన నేత సత్తిబాబు బరోసా.



**హుకుంపేట, సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం ఆదివాసి ప్రాంతంలో గిరిజన హక్కులు చట్టాలను ఉల్లంఘించి నిర్వహించే బహుళ ప్రాజెక్టుల నిర్మాణాన్ని జనసేన పార్టీ వెతిరేకిస్తుందని ఆ పార్టీ మండల నాయకులు సూపర్ ఎంపీటీసీ నైని సత్తిబాబు ఆదివాసులకు బరోసా నిస్తూ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఆదివాసులకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ప్రత్యేక హక్కులు చట్టాలను జనసేన పార్టి గౌరవిస్తుందన్నారు. వాటిని పటిష్టంగా అమలుకు మా అది నాయకులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు. 2019 లోనే గత ప్రభుత్వం గిరిజన హక్కులు చట్టాలను ఏమాత్రం పట్టించుకోకుండా అనుమతించిది. వ్యాస్తవాలు తెలియకుండ కొంతమంది తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు.హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణల గూర్చి గిరిజనులు ఆందోళన చెందనక్కర లేదని, కచ్చితంగా న్యాయం జరుగుతుందని, జనసేన పార్టీ గిరిజనులకు అండగా ఉంటుందని తెలిపారు.

## భీంగల్ పట్టణ ప్రజలకు అభినందనలు

# తెలియజేసిన మున్సిపల్ కమిషనర్



**ప్రతినిధిముఖీద్ బాల్కొండ నియోజకవర్గం సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీమ్గల్ మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్ పట్టణ ప్రజలకు ఉద్దేశించి గణేష్ నవరాత్రులు గణేష్ నిమజ్జనం శాంతియుతంగా జరుపుకున్న పట్టణ ప్రజలకు అధికార యంత్రాంగం తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాం మున్సిపల్ పట్టణ ప్రజలు అధికారులని సహకరించినందుకు మేము కృతజ్ఞతలు తెలుపుతున్నాం భీమ్గల్ సర్వ సమాజ్ సభ్యులకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాం అదేవిధంగా భీంగల్ పట్టణంలో పాత్రికేయ మిత్రులకు ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా మిత్రులకు గణేష్ ఉత్సవాల కార్యక్రమాలు ప్రజలకు ప్రభుత్వానికి తెలియపరిచేలా చేసినందుకు అధికారుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం పట్టణంలో ప్రతి పండగ ఇలాగ శాంతియుతంగా జరుపుకోవాలని అల్లర్లకు పాల్పడద్దని ప్రజలకు ఉద్దేశించి కమిషనర్ గోపు గంగాధర్ చెప్పారు మా మున్సిపాలిటీకి సహకరించిన పోలీస్ శాఖకు రెవెన్యూ శాఖకు మండల శాఖకు విద్యుత్ శాఖ ప్రతి ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించినందుకు మున్సిపల్ తరపున పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాం

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల....



**ఆలేరు సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలోని రామ్ శివాజీ నగర్ లో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక మండపంలో శనివారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆత్మకూరు ఎం మండల కేంద్రంలో ఓల్డ్ సిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక నిమజ్జనా కార్యక్రమానికి హాజరై, స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం యాదగిరిగుట్ట మండలంలోని కంటెం గూడెం గ్రామానికి చెందిన ఏనుగుల ఉదయ్ అనే ఉపాధ్యాయుడు మరణించిన విషయం తెలుసుకున్న ఆయన ఉదయ్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామానికి చెందిన చీర యాదమ్మ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న ఆయన యాదమ్మ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గణేష్ మండప నిర్వాహకులు, మృతుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## గణేష్ నిమజ్జనం పూర్తి చేసుకున్న వినాయక భక్తులకు శుభకాంక్షలు తెలిపిన వేముల బ్రదర్స్



**ప్రతినిధి ముఖీద్ బాల్కొండ నియోజకవర్గం సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండల కేంద్రానికి చెందిన వేముల బ్రదర్స్ శనివారం నాడు బాల్కొండ నియోజకవర్గం ప్రజలకు ఉద్దేశించి గణేషు ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకున్న భక్తులకు గ్రామ పెద్దలకు యువకులకు మహిళలకు పేరుపేరునా వేముల కుటుంబ సభ్యుల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నాం ప్రతి సంవత్సరం వినాయక ఉత్సవాలు ఇలాగ శాంతియుతంగా జరుపుకోవాలని గణేష్ తొమ్మిది రోజుల ఉత్సవాలు నిమతమైన భక్తులకు ధన్యవాదాలు అఖండ భూమి పత్రిక ద్వారా తెలియజేస్తున్నాం వినాయక ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకున్న ప్రతి పండుగ ఇలాగానే శాంతియుతంగా అందర్నీ కలుపుకొని ప్రతి పండుగ ఘనంగా జరుపుకోవాలని ప్రత్యేకంగా యువకులకు సూచించారు బాల్కొండ నియోజకవర్గ ప్రజలకు వేముల కుటుంబం ఎప్పుడు అండగా ఉంటుందని చెప్పారు ప్రతి పండుగ శాంతియుతంగా జరుపుకోవాలని మేము ఆశిస్తున్నాం మీ సేవకులం వేముల కుటుంబం

## ఉపాధ్యాయుని కోసం విద్యార్థుల ఆందోళన



**స్టేషన్ ఘనపూర్ సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ లోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుని డిప్యూటేషన్ పై పంపారంటూ విద్యార్థులు ఆందోళనకు దిగారు. ఉపాధ్యాయిని డిప్యూటేషన్ను రద్దు చేయాలని కోరుతూ ఉదయం 7 గంటల నుండి నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, పచ్చి మంచినీళ్లు ముట్టకుండా కూర్చున్నారు. పై అధికారులు వచ్చేవరకు లేచేది లేదని కరాకండిగా చెబుతున్నారు. తప్పు చేసిన వారిని ఇక్కడే ఉంచి, తప్పు చేయని మాస్టారును పంపడం ఏంటి అని ఈ సందర్భంగా విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. మా సార్ ను తిరిగి పంపకపోతే ఇక్కడే మందు తాగి చనిపోతామని బైఠాయించారు.

## తెలంగాణ ఆడబిడ్డలకు రేవంతన్న కానుకగా ఇందిరమ్మ చీరలు పంపిణీ..




**హైద్రాబాద్ సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మహిళకు రెండు ఇందిరమ్మ చీరలు అందించనున్న కాంగ్రెస్ ప్రభుత్వం. గత ప్రభుత్వంలా నాసిరకం చీరలు కాకుండా ఒక్కొక్కటి ?800 విలువ గల రెండు నాణ్యమైన చీరలు అందించనున్న ప్రజాప్రభుత్వం.. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా సెప్టెంబర్ 22 నుంచి 30 వరకు రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల చీరల పంపిణీ.. ఈ పథకం ద్వారా 6000 మందికి పైగా చేనేత కార్మికులకు ఉపాధి కల్పించి,తెలంగాణ చేనేత రంగాన్ని కాపాడుతున్న రేవంతన్న సర్కార్. పండుగ పూట ఆడబిడ్డల కండ్లల్లో సంతోషం నింపుతున్న ప్రజాప్రభుత్వం.

# మీడియా ముసుగులో అక్రమాలకు పాల్పడుతున్న అక్రమార్కులు



**హైదరాబాద్ సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** హైడ్రా పేరిట పలువురిని బెదిరించి 50 లక్షల రూపాయలు వసూలు చేసిన వెలుగు ప్రతినిధులు, ఫేక్ అడ్వకేటు నరేష్ సుంకర. మీడియా ప్రతినిధుల ముసుగులో పలువురిని బెదిరింపులకు గురిచేస్తూ లక్షల రూపాయలు వసూలు చేస్తున్న మాఫియా గుర్తు రట్టు అయ్యింది. అందరి జీవితాలలో వెలుగు నింపుతామని ప్రచారం చేసుకునే డిజిటల్ మీడియా ప్రతినిధి, ఫేక్ అడ్వకేట్ నరేష్ సుంకర ప్రవీణ్ అనే ముగ్గురిపై పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్లో హైడ్రా కేసు పెట్టింది. వివరాల్లోకి వెళ్తే హైదరాబాద్ తుక్కుగూడ మున్సిపాలిటీ మంకల్ గ్రామ పరిధిలో వర్టెక్స్ అనే కంపెనీ లే అవుట్ వేయగా, సూరారం చెరువును ఆక్రమించి, కొత్త కుంటలో మట్టిపోసి, బాక్స్ డ్రైవింగ్ నిర్మించారని హైడ్రాకు ఫిర్యాదు అందింది. ఈ వ్యవహారంపై అందరి జీవితాలలో వెలుగు నింపుతానని ప్రచారం చేసుకునే డీజిల్ మీడియా ప్రతినిధి కొన్ని రోజుల కిందట తన యూట్యూబ్ ఛానల్ లో హంగామా చేయగా ఫేక్ న్యాయవాదిగా చలామణి అవుతూ ఇటీవల బార్ కౌన్సిల్ నుండి తొలగించిన నరేష్ సుంకర వారికి తోడయ్యాడు. హైడ్రా నిర్మాణ సంస్థ విచారణ చేపట్టి వర్టెక్స్ కంపెనీ పై రెండు కేసులు నమోదు చేసింది. తమ భూమిని సైతం వర్టెక్స్ సంస్థ ఆక్రమించి రోడ్లు నిర్మించిందని చైతన్య రెడ్డి అనే మహిళ హైడ్రాకు ఫిర్యాదు చేశారు. రోడ్డును తొలగించాలని ఫిర్యాదుతో ఇరువర్గాలతో హైడ్రా విచారణ జరుగుతున్న నేపథ్యంలో మాకు హైడ్రా అధికారులు తెలుసని చైతన్య రెడ్డికి న్యాయం చేస్తామని ఆమెనుండి వీరంతా కలిసి 50 లక్షల రూపాయలు వసూలు చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. హైడ్రా అధికారులు పహడి షరీఫ్ పోలీస్ స్టేషన్లో అక్రమాలకు పాల్పడివారిపైపై ఫిర్యాదు చేశారు.....

# ప్రైవేట్ ఫైనాన్సర్ మరియు బ్యాంకుల వేధింపులను అరికట్టాలి కెవిపిఎస్ ..వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



**అమలాపురం సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** కుల వృక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా కన్వీనర్ చెట్టు బత్తుల తులసి రావు మరియు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ప్రైవేటు ఫైనాన్స్ లు . ప్రైవేటు బ్యాంకులు వేధింపులు రోజురోజుకి పెరుగుతున్నాయని వీటిని అరికట్టాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు ఇటీవల కాలంలో అల్లవరం మండలం తాడికొనా గ్రామానికి చెందిన ఒక వ్యక్తిపై ప్రైవేటు బ్యాంకులో వేధింపులు చేస్తున్నాయని మా దృష్టికి రావడం దీన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేసి జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం అందించి అందించామని ఈ సందర్భంగా ఫైనాన్సు వేధింపులను ప్రైవేటు బ్యాంకు వేధింపులను అరికట్టాలని జిల్లా కలెక్టర్ గారిని కోరామని అయినప్పటికీ నేటికీ ప్రైవేటు బ్యాంకులు బైక్ ఫైనాన్స్ కంపెనీలు వేధింపులునేటికీకొనసాగుతున్నాయని ఈ సందర్భంగా వారు వాపోయారు నేడు అల్లవరం మండలం చెందినటువంటి ఒక దళిత యువకుడిని అమలాపురం మహిపాల వీధి లో గల శ్రీలక్ష్మి నరసింహ ఫైనాన్స్ యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రోజువారీ వడ్డీలు పేరుతో మరియ అధిక వడ్డీలు వసూలు చేస్తూ వేదిస్తున్నారని అంతే కాకుండా ఫైనాన్స్ అగ్రిమెంట్ చేయించుకొన్న కాల పరిమితికి ఏడు నెలలు ముందుగానే రుణాన్ని తిరిగి చెల్లించినప్పటికి కూడా ఇంకా అధికంగా డబ్బులు కట్టాలని బెదిరిస్తు వేదిస్తున్నారని వారు తెలిపారు డబ్బులు తగ్గించాలని మాకు క్లియరెన్స్ సర్టిఫికెట్ ఇవ్వాలని ఆ శ్రీ లక్ష్మీ ఫైనాన్స్ వారిని దళిత యువకుడు వేడుకొనగా అమలాపురం పరిసర ప్రాంతాల్లో నీనే ఫైనాన్స్ వ్యాపార సామ్రాజనికి రారాజునని నేను ఏది చెబితే అదే సాసనం అదే జరుగుతుంది అలాగే జరగాలని నా మాట కాదని ఎవ్వడు ఏమి చెయ్యలేడు నేను చెప్పిన ఎమౌంట్ కట్టి వలసిందే లేకుంటే చక్రి వడ్డీ బారు వడ్డీలు రోజువారీ వడ్డీలతో మీ దగ్గర ఎలా వసూలు చెయ్యాలో నాకు తెలుసు మీరు నన్నేమి చెయ్యలేరని మీకు దిక్కున్న వారికి చెప్పుకోండి బెదిరించారని ఆ దళిత యువకుడు కులవృక్ష వ్యతిరేక పోరాట సంఘం ముందు వాపోయాడు అని అన్నారు అంతేకాకుండా నేను చెప్పిన డబ్బులు కట్టకుండా ఉంటే మీ అంతు చూస్తానని శ్రీ లక్ష్మి నరసింహ ఫైనాన్స్ యాజమాన్యం ( ఫోన్ :- 9493331999 ) వారు భయపెడుతున్నారని, కుల వృవక్ష వ్యతిరేక పోరాట సంఘం సంఘాన్ని ఆశ్రయించడం జరిగిందని ఈ సందర్భంగా వారు తెలిపారు సంబంధిత శ్రీ లక్ష్మీ నరసింహ ఫైనాన్స్ యాజమాన్యంపై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు అలాగే నేడు అమలాపురం టౌన్ పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ చేయడం జరిగిందని వారు ఈ సందర్భంగా తెలిపారు తక్షణం పోలీసు వారు శ్రీ లక్ష్మీ ఫైనాన్స్ యాజమాన్యంపై ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేసి బాధితుడికి న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. శెట్టిబత్తుల తులసీరావ్ జిల్లా కన్వీనర్

# చంద్రన్న సూపర్ సిక్స్ సూపర్ హిట్..!


స్త్రీ శక్తి విజయోత్సవ ర్యాలీని అదరగొట్టిన మహిళా మణులు..!

ర్యాలీలో పాల్గొన్న ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్..!

చంద్రన్న నినాదాలతో హెూరెత్తిన వింజమూరు..!



**వింజమూరు సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** చంద్రన్న సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని, స్త్రీ శక్తి పథకం బంపర్ హిట్ కావడంతో ఉదయగిరి నియోజకవర్గంలోని మహిళా మణులు, వింజమూరులో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. స్థానిక బంగ్లా సెంటర్ నుండి, ఎస్వీఎస్ కళ్యాణమండపం వరకు చంద్రన్న నినాదాలతో, హెూరెత్తిస్తూ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ముఖ్యఅతిథిగా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన విజయోత్సవ సభలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, మన ప్రభుత్వం మంచి ప్రభుత్వమని, విజన్ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా రాష్ట్రంలో పరిపాలన కొనసాగుతుందన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నారు. ఆడపడుచులంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి వెనలేని అభిమానమని, వారిని స్థితిమంతులను చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. గడిచిన ఏడాది కాలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పెంపకం, ఉచిత గ్యాస్ సిలిండర్ , తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ,స్త్రీ శక్తి పథకం, అద్భుతంగా అమలు చేశారన్నారు. వక్తులు మాట్లాడుతూ, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ నియోజక అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ పరిపాలన కొనసాగిస్తున్నారని కొనియాడారు. గడిచిన సంవత్సర కాలంలో సుమారు 200 కోట్ల రూపాయలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి పూర్తి చేయడం జరిగిందన్నారు. మహిళల ఉపాధి కోసం ప్రయత్నం చేస్తున్నారని, పరిశ్రమల ద్వారా అది సాధ్యమన్నారు. మంత్రి నారా లోకేష్ విద్య వ్యవస్థలో నూతన వరవడి సృష్టిస్తున్నారన్నారు. రాష్ట్రం అగ్రగామిగా నిలవాలంటే, కూటమి ప్రభుత్వం పాలన కొనసాగాలని తెలిపారు. అనంతరం అతిథులను, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పార్టీ అధ్యక్షులు అబ్దుల్అజీజ్ మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్ రాష్ట్ర కార్యదర్శిలు మన్నేటి వెంకటరెడ్డి, ఎల్ సి రమణారెడ్డి, ఎంపీపీ మెట్టుకూరి శిరీషా, మాజీ జెడ్పిటిసి సభ్యులు, కలివేల జ్యోతి, తెలుగు మహిళ అధ్యక్షురాలు,కోడవ కంటి భాగ్యమ్మ, స్టేట్ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ ఆవుల అరుణ, టెలికాం అడ్వైజర్ కమిటీ డైరెక్టర్ తాటికొండ అనూష, తెలుగు మహిళ అధ్యక్షు రాళ్ల అప్ప సాని హాజరతమ్మ ,నూతల పాటి జయలక్ష్మి, పి బాల చెన్నమ్మ, అక్కమ్మ, వేమూరి భాగ్యలక్ష్మి, కుంకు జయలక్ష్మి, సీమిలి శ్రీదేవి, మొక్క సుజాత, మేదరమెట్ల సునీత, వి అనురాధ, టిడిపి సెక్రెటరీ, వంటేరు పద్మమ్మ, ఎంపీటీసీ సభ్యులు, వనిపెంట హైమావతి, వైభవాని, మట్ల శాంతి, తమ్మిశెట్టి వెంకటసుబ్బమ్మ, సర్పంచులు, నల్లగొండ సృజన, ఉప్పు రేట్ల సుబ్బలక్ష్మి, గాజులపల్లి భారతి, పెంద్యాల పద్మ, మతకాల తిరుపతమ్మ, సత్తెనపల్లి వరలక్ష్మి, నాగినేని ఆదిలక్ష్మమ్మ, తెల్ల గొర్ల సుశీలమ్మ, కందుల నాగేశ్వరి, ఉండేలా నాగమ్మ, పి హజరతమ్మ, మొక్క సుజాత, గోగుల మంజుల, బుర్రి శ్రీవాణి, ఉన్నం సరస్వతి,మండల కన్వీనర్లు గూడ నరసారెడ్డి, సిహెచ్ బయన్న, బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, మధు మోహన్ రెడ్డి, చంద్ర మధుసూదన్ రావు, పేలపూడి వెంకటరత్నం, ఉండేలా గురువారెడ్డి, కప్ప ప్రభాకర్ రాజు,పోలినేని చంద్రబాబు నాయుడు,పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, సీనియర్ నాయకులు, చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, గణపం సుదర్శన్ రెడ్డి, మంచాల శ్రీనివాసులు నాయుడు,వనిపెంట సుబ్బారెడ్డి, జూపల్లి రాజారావు, అంకినపల్లి ఓబుల్ రెడ్డి, కోడూరు నాగిరెడ్డి,ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, కూనల వెంకటేశ్వర్లు, చీకుర్తి రవీంద్రబాబు, చల్లా శ్రీనివాసులు యాదవ్, పాములపాటి మాల్యాద్రి, పీవీ నాయుడు, గాలి రామ్మోహన్ నాయుడు, ఏగినేని శ్రీనివాసులు నాయుడు, పేరం సుధాకర్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, కటకం ప్రసన్నకుమార్, బండారు సత్యనారాయణ, ముంతా శ్రీనివాసులు యాదవ్, నల్లి పోగు నరసింహులు, బొజ్జ నరసింహులు, మట్ల నాగయ్య, నల్లి పోగు రాజా, దాసరి అశోక్, పోలినేని రమేష్, వేలూరి వెంకటేశ్వర్లు, గోరంట్ల నరసింహ, గొడుగులూరి మాలకొండ రాయుడు, ఆంధ్ర బాల గురువారెడ్డి, సంధి రెడ్డి నాగేశ్వరరావు, యారవ కిష్టయ్య, ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, గువ్వల కృష్ణారెడ్డి, దాట్ల కృష్ణారెడ్డి, దాట్ల రమణారెడ్డి, బొల్లినేని వెంకట రామారావు, పూనూరు భాస్కర్ రెడ్డి, చింతా సుబ్బారెడ్డి , వర్తినేని వెంకటేశ్వర్లు,వేమూరి దొరస్వామి నాయుడు, టీవీ సుబ్బారావు,ఎం రాఘవరెడ్డి, కే కొండప నాయుడు, తాతయ్య, మాధవరావు, బి వెంకయ్య, పాముల సుబ్బరాయుడు, రావెళ్ల నాగేంద్ర, కామేపల్లి వెంకటరత్నం, వెంకటనారాయణ, పులిచర్ల వెంకటనారాయణ,డేగ మధు యాదవ్, తదితరులు ఉన్నారు.



# సోషల్ మీడియా ద్వారా పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలి

వైసిపి పార్టీ కో ఆర్టినేటర్ ముద్రగడ గిరిబాబు

**ప్రత్తిపాడు సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** సోషల్ మీడియా ద్వారా పార్టీ కార్యకమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. ఏలేశ్వరం మండలం రూరల్ సోషల్ మీడియా సభ్యులతో గిరిబాబు సమావేశాన్ని నిర్వహించారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేలా సోషల్ మీడియా సభ్యులందరూ కృషి చేయాలని, పార్టీని బలోపేతం చేయడంలో సోషల్ మీడియా కీలక పాత్ర పోషించాలని కోరారు. పార్టీకి నిరంతరం కృషి చేస్తున్న రూరల్ సోషల్ మీడియా కన్వీనర్ కొమ్ముల రాజశేఖర్ ను,గిరిబాబు సాలువాతో సత్కరించారు. సోషల్ మీడియా సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆపిల్ ఐఫోన్లు, పాడ్, మ్యాక్ యూజర్లు బీ అలర్ట్ సెక్యూరిటీ అప్ డేట్ చేసుకోవాలన్న కేంద్రం



ఆపిల్ ఐఫోన్, ఐపాడ్, మ్యాక్‌లు వాడే వారు అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ మంత్రిత్వశాఖ అనుబంధ ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం హెచ్చరించింది. అనుమతుల్లేకుండా ఫోన్లలోకి హ్యాకర్లు చొరబడి డేటా చోరీ చేయడంతోపాటు ఆ ఫోన్లు నియంత్రణలోకి తీసుకునే ముప్పు ఉందని తెలిపింది. 'ఆపిల్ ఉత్పత్తుల్లో రెండు రకాల బలహీనతలు గుర్తించాం. వాటిని సైబర్ అటాకర్లు వాడుకుని ఎక్స్ఎస్ఎస్ దాడులు చేసే అవకాశం ఉంది. ఆపిల్ ఐఓఎస్, ఐపాడ్ ఓఎస్-ఎస్‌ల్లో 18.1.1 ముందు వర్షన్లు, ఆపిల్ ఐఓఎస్, ఐపాడ్ ఓఎస్‌ల్లో 17.7.2 ముందు వర్షన్లు, ఆపిల్ మ్యాక్ ఓఎస్ సుక్వోయా 15.1.1 ముందు వర్షన్లు, ఆపిల్ విజన్ ఓఎస్ 2.1.1 ముందు వర్షన్, ఆపిల్ సఫారీ 18.1.1 ముందు వెర్షన్ వాడే వారు అప్రమత్తంగా ఉండాలని సెర్ట్-ఇన్ హెచ్చరించింది. ఈ వర్షన్ల యూజర్లు తమ ఆపిల్ డివైజ్‌ల్లో సెక్యూరిటీ అప్ డేట్లకు అనుకూలంగా చర్యలు తీసుకోవడంతోపాటు సరికొత్తగా సాఫ్ట్ వేర్ వర్షన్లు ఇన్ స్టాల్ చేసుకోవాలని తెలిపింది. ఇటీవలి కాలంలో ఆపిల్ ఫోన్లు, ఇతర డివైజ్‌ల్లో భద్రతపై సెర్ట్-ఇన్ తరుచుగా హెచ్చరికలు జారీ చేస్తోంది. గత ఏప్రిల్ నెలలోనూ ఇవే హెచ్చరికలు జారీ చేసింది.

## అప్పటి వరకూ అదానీ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టం తేల్చేసిన ఫ్రాన్స్ విద్యుత్ సంస్థ టోటల్ ఎనర్జీస్




గౌతం అదానీ సారధ్యంలోని అదానీ గ్రూప్ సంస్థలకు గట్టి షాక్ తగిలింది. అదానీ గ్రూప్‌పై అమెరికా కోర్టులో కేసు తేలేంత వరకూ ఆ గ్రూప్ సంస్థల్లో కొత్తగా పెట్టుబడులు పెట్టబోమని ఫ్రాన్స్ విద్యుత్ తయారీ సంస్థ 'టోటల్ ఎనర్జీస్' సోమవారం ప్రకటించింది. అదానీ గ్రీన్ ఎనర్జీలో టోటల్ ఎనర్జీస్ గత సెప్టెంబర్‌లో 3.2 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడతామని ప్రకటించింది. తాజా పరిస్థితుల నేపథ్యంలో అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ సంస్థలో తమ హక్కులను కాపాడుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని టోటల్ ఎనర్జీస్ తెలిపింది. 'అమెరికా కోర్టులో అభియోగాల్లో నిజానిజాలపై టోటల్ ఎనర్జీస్ భాగస్వామి కావడం గానీ, లక్ష్యంగా చేసుకోవడం గానీ చేయలేదు. అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ (ఏజీఈఎల్)లో మైనారిటీ వాటాదారు (19.75 శాతం), ఏజీఈఎల్ జాయింట్ వెంచర్‌లో 50 శాతం వాటాదారుగా మా హక్కుల పరిరక్షణకు చర్యలు తీసుకుంటాం' అని టోటల్ ఎనర్జీస్ ఓ ప్రకటనలో వెల్లడించింది. 2021 జనవరిలో అదానీ గ్రీన్ ఎనర్జీలో టోటల్ ఎనర్జీస్ 19.75 శాతం వాటా కొనుగలు చేసింది. 2020లో ఏజీఈఎల్ 23, 2023లో ఏఆర్ఈఎల్9, 2024లో ఏఆర్ఈఎల్64 అనే జాయింట్ వెంచర్ సంస్థల్లో టోటల్ ఎనర్జీస్ 50 శాతం వాటా కలిగి ఉంది.

## భారీగా తగ్గిన బంగారం.. వెండి ధరలు..!



దేశ రాజధానిలో బంగారం తులం ధర సోమవారం రూ.1000 క్షీణించి రూ.79,400లకు పడిపోయింది. 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.1000 తగ్గి రూ.79,000లకు చేరుకుంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1600 పతనమై రూ.91,700 వద్ద స్థిర పడింది. శుక్రవారం తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.80,400 వద్ద ముగిసింది. కిలో వెండి ధర రూ.93,300 పలికింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో డిసెంబర్ డెలివరీ బంగారం తులం ధర రూ.1071 తగ్గి రూ.76,545లకు చేరుకున్నది. కిలో వెండి ధర డిసెంబర్ డెలివరీ ధర రూ.1,468 పతనమై రూ.89,300 వద్ద ముగిసింది. అంతర్జాతీయంగా కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 40.80 డాలర్లు పతనమై 2696.40 డాలర్లకు చేరుకున్నది. ఔన్స్ వెండి ధర 1.7 శాతం తగ్గి 31.24 డాలర్లు పలికింది.

## ఇండ్ల రుణాల వడ్డీపై ఆదాయం పన్ను మినహాయించాలి కేంద్రానికి క్రెడాయ్ అప్పీల్



అఫార్డబుల్ హౌసింగ్ అనే పదానికి నిర్వచనం సవరించాలని కేంద్రాన్ని ప్రముఖ రియాల్టీ డెవలపర్ల సంస్థ %-% కాన్ఫిడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) కోరింది. రోజురోజుకు అఫార్డబుల్ హౌసింగ్‌కు గిరాకీ పెరుగుతున్న నేపథ్యంలో ఇండ్ల రుణాలపై వడ్డీ చెల్లింపులకు పన్ను పూర్తిగా మాఫీ చేయాలని కోరింది. ప్రస్తుతం ఆదాయం పన్ను చట్టం కింద ఇంటి రుణాలు తీసుకున్నవారు రుణాలపై రూ.2 లక్షల వడ్డీ చెల్లింపుపై ఆదాయం పన్ను మినహాయింపు లభిస్తుంది. కానీ మొత్తం వడ్డీ చెల్లింపునకు ఆదాయం పన్ను రాయితీ కల్పించాలని క్రెడాయ్ ప్రెసిడెంట్ బొమన్ ఇరానీ అభ్యర్థించారు. క్రెడాయ్ 25వ వార్షికోత్సవం సందర్భంగా రూ.45 లక్షల్లోపు అఫార్డబుల్ హౌసింగ్ అన్న నిర్వచనాన్ని రూ.75-80 లక్షలకు సవరించాలని కోరారు. అలాగే రూ.75-80 లక్షల్లోపు విలువ గల నిర్మాణంలో ఉన్న ఇండ్ల నిర్మాణాలపై జీఎస్టీ ఒకశాతానికి పరిమితం చేయాలని అభ్యర్థించారు. ఇప్పుడు రూ.45 లక్షల్లోపు విలువ గల ఇండ్ల నిర్మాణంపై జీఎస్టీ ఒక్క శాతం ఉంది. రూ.45 లక్షలపై చిలుకు విలువ గల నిర్మాణంలోని ఇండ్లపై ఐదుశాతం జీఎస్టీ వర్తిస్తుంది. దీనిపై డెవలపర్లు ఇన్ పుట్ టాక్స్ క్రెడిట్ క్లయిమ్ చేసుకునేందుకు నిబంధనలు అనుమతించడం లేదు. 2017లో అఫార్డబుల్ హౌసింగ్ అంటే రూ.45 లక్షల్లోపు విలువ గల ఇల్లు అని నిర్ణయించారు. కానీ 2017 నుంచి పెరిగిన వార్షిక ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకున్నా, ఈ పరిమితిని రూ.75-80 లక్షలకు పెంచాలని బొమన్ ఇరానీ కోరారు. జీఎస్టీ తగ్గించడంతోపాటు అఫార్డబుల్ హౌసింగ్ నిర్వచనాన్ని సవరిస్తే ఇండ్ల కొనుగోలుదారులు లబ్ధి పొందుతారని పేర్కొన్నారు. ఇక ఇండ్ల నిర్మాణ అనుమతులకు 12 నుంచి 18 నెలల వరకూ టైం పడుతుందని, వేగంగా అనుమతులు ఇచ్చేలా చూడాలని అభ్యర్థించారు.

## వెల్దుర్తి మండలంలో స్పెషల్ కలెక్టర్ ల సుడిగాలి పర్యటన





స్థానిక అధికారులపై కన్నెర్ర చేసిన స్పెషల్ కలెక్టర్లు..


మరొకసారి ఈ సమస్యలు పునరావృతం కాకూడదని హెచ్చరికలు జారీచేసిన స్పెషల్ కలెక్టర్లు.





**వెల్దుర్తి సెప్టెంబర్ 06 (అఖండ భూమి న్యూస్) :** మండలంలోని రత్నపల్లె, అల్లు గుండు, వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయతీ లలో శనివారం స్పెషల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, తులసి దేవి, ఆంజనేయులు లు సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా సచివాలయాలు, వైద్యశాలలు, తనిఖీలు చేశారు. అనంతరం శానిటేషన్, డాక్టర్ల పనితీరు, మౌలిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మండలంలోని సిహెచ్సి, పీహెచ్సీలను పర్యవేక్షించి స్వయంగా పరిశీలించడం జరిగింది. సంబంధిత డాక్టర్లతో ముఖాముఖిగా మాట్లాడారు. సీజనల్ వ్యాధుల పట్ల, డెంగ్యూ వ్యాధుల పట్ల, మలేరియా వ్యాధుల పట్ల, రికార్డులను పరిశీలించడం జరిగింది. వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయతీ నందు ప్రభుత్వ వైద్యశాల నుండి పోలీస్ స్టేషన్ ఆవరణ వరకు మేజర్ సమస్య డ్రైనేజీ కాలువ నిర్మాణంపై ఆరా తీశారు. మా దృష్టికి వచ్చిన సమస్యలు మరొకసారి పునరావృతం కాకుండా చూసుకోవాలి అని హెచ్చరికలు జారీ చేశారు. ఈ కాల్వ లేకపోవడంతో ఎక్కడ పడితే అక్కడ మురుగునీరు నిల్వలు ఉండడం వలన దోమలు వ్యాప్తి చెంది ప్రజల ప్రాణాలకు హాని కలిగించే విధంగా ఉందని స్థానికులు తెలిపారు. మండలంలోని సమస్యలన్నీ కలెక్టర్ పి రంజిత్ భాషకు అందజేస్తామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమాలలో మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి ఐజయ్య, గిడ్డయ్య, చిన్న హరి, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల విద్య కోసం.. ఇలా పొదుపు చేసేద్దాం



పిల్లల విద్య కోసం ప్రణాళిక అనేది తల్లిదండ్రులకున్న అత్యంత కీలక ఆర్థికాంశం. పిల్లలు చిన్నగా ఉన్నప్పుడే వారి ఉన్నత విద్య ఖర్చుల కోసం పొదుపు చేయడం ఎంతో తెలివైన పని. అయితే అందుకున్న మార్గాలను పరిశీలిస్తే..

**ఈక్విటీలు, మ్యూచువల్ ఫండ్లు**

పిల్లల ఉన్నత విద్య వంటి దీర్ఘకాల లక్ష్యాల కోసం స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు సరైన నిర్ణయమనే చెప్పవచ్చు. మ్యూచువల్ ఫండ్లలో సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ల (సిప్) ద్వారా ఈక్విటీల్లో పెట్టుబడులు పెట్టవచ్చు.

**హైబ్రిడ్ ఫండ్స్**

హైబ్రిడ్ ఫండ్స్.. అటు ఈక్విటీల్లో, ఇటు డెట్ సాధనాల్లో పెట్టుబడులు పెడుతాయి. వీటిలో రిస్క్, రిటర్న్స్ అనేవి సమతూకంగా ఉంటాయి.

**విద్యా పథకాలు**

వివిధ మ్యూచువల్ ఫండ్స్ పిల్లల విద్య కోసం రకరకాల పథకాలను ఆఫర్ చేస్తున్నాయి. ఇవి ఈక్విటీలు, రుణ లేదా బంగారాల్లో పెట్టుబడులు పెడుతాయి.

**ఫిక్స్‌డ్ డిపాజిట్లు**

తక్కువ రాబడులను అందించినా.. సురక్షిత పెట్టుబడులుగా వీటిని చెప్పుకోవచ్చు. ఈక్విటీలు, మ్యూచువల్ ఫండ్స్‌తో పోల్చితే వీటిలో రిస్క్ ఉండదు. కచ్చితమైన రాబడులుంటాయి.


**విద్యా రుణాలు**


ట్యూషన్ ఫీజులు, రోజువారీ జీవన ఖర్చులు, ఇతరత్రా వ్యయాలను ఈ విద్యా రుణాలతో అధిగమించవచ్చు. పిల్లల విద్య పూర్తయిన తర్వాత తిరిగి చెల్లించేలా మారటోరియం పీరియడ్‌కు వీలుంటుంది. అంతేగాక పాత పన్ను విధానం కింద ఆదాయ పన్ను (ఐటీ) చట్టంలోని సెక్షన్ 80ఈ ద్వారా రుణగ్రహీతలు పన్ను మినహాయింపులనూ అందుకోవచ్చు.

**బీమా ప్లాన్లు**

చైల్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్లు.. అటు పెట్టుబడి, ఇటు బీమా సదుపాయంతో ఉంటాయి. ఒకవేళ పాలసీదారు దురదృష్టవశాత్తు చనిపోతే ఒకేసారి పెద్దమొత్తంలో కుటుంబీకులకు ధన సాయం లభిస్తుంది.

## ఒడిదొడుకుల్లోనే పయనం ఈ వారం మార్కెట్లను ప్రభావితం చేసే అంశాలివే




దేశీయ స్టాక్ మార్కెట్లలో తీవ్ర స్థాయిలో ఒడిదొడుకులు కొనసాగుతున్నాయి. గడిచిన నెల 15 రోజులుగా సూచీలు పడుతూలేస్తూనే పయనిస్తున్నాయి. దేశ, విదేశీ ప్రతికూలతల నడుమ మదుపరులు పెట్టుబడుల విషయంలో ఆచితూచి స్పందిస్తున్నారు. అయితే అమ్మకాలు.. లేదంటే కొనుగోళ్లకు పెద్దపీట వేస్తూ పోతున్నారు. ఈ క్రమంలోనే గత వారం సూచీలు పెద్ద ఎత్తున లాభాలను అందుకున్నాయి. అంతకుముందు వారం ముగింపుతో చూస్తే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,536.80 పాయింట్లు లేదా 1.98 శాతం ఎగిసి 79,117.11 వద్ద నిలిచింది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 374.55 పాయింట్లు లేదా 1.59 శాతం ఎగబాకి 23,907.25 దగ్గర ముగిసింది. ఆ మునుపటి వారం ఇంతకన్నా ఎక్కువ నష్టాలపాలైన సంగతి విదితమే. ఇక ఈ వారం విషయానికొస్తే.. మార్కెట్లను ప్రభావితం చేసే అంశాలు చాలానే ఉన్నాయి. తీవ్రరూపం దాల్చుతున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, అమెరికాలో అదానీపై కేసు, క్యూ2 జీడీపీ గణాంకాలు, విదేశీ మదుపరుల పెట్టుబడులు ప్రధానంగా చెప్పుకోవచ్చు. డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ కదలికలు, గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, ముడి చమురు ధరలు కూడా ముఖ్యమే. దీంతో ఆటుపోట్లకు ఆస్కారం ఎక్కువగానే ఉన్నది. అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 23,500 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 23,300 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 24,300-24,500 మధ్యకు వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.

**ఈక్విటీల్లో ఇన్వెస్ట్ చేస్తారా?**

ఒక కంపెనీ షేర్లను దాని ఈక్విటీలో పాల్గొని మదుపరులు కొనుగోలు చేయవచ్చు. లిస్టెడ్ కంపెనీలైతే వాటి షేర్లు స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదై ఉంటాయి. దీంతో ఎక్స్ఛేంజీల ద్వారా వాటిని కొనవచ్చు. ఇందుకు డిపాజిటరీ పార్టిసిపెంట్‌తో కూడిన డీమ్యాట్ అకౌంట్, బ్యాంక్ అకౌంట్‌లు అవసరం. అలాగే షేర్ల క్రయవిక్రయాల కోసం బ్రోకర్‌తో ఓ ట్రేడింగ్ అకౌంట్‌ను తెరవడం కూడా ముఖ్యమే.

**ఈటీఎఫ్‌ల ద్వారా..**

ఏదో ఒక షేర్‌లో పెట్టుబడులు పెట్టడానికి బదులుగా ఎక్స్ఛేంజ్‌పై నమోదైన ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఇండెక్స్ ఫండ్స్ (ఈటీఎఫ్)ను కొనడం ద్వారా మొత్తం ఇండెక్స్‌లోనే పాలుపంచుకోవచ్చు. అలాగే ఈటీఎఫ్ ఇన్వెస్ట్‌మెంట్.. పెట్టుబడి వైవిధ్యాన్ని కూడా చూపిస్తుంది.

**ఈక్విటీ ఎంఎఫ్‌లు**

ఈక్విటీ ఆధారిత మ్యూచువల్ ఫండ్ (ఎంఎఫ్) స్కీముల ద్వారా కూడా ఈక్విటీల్లో మదుపు చేయవచ్చు. ఈ పథకాలు తమ దగ్గరున్న నిధుల్లో 65 శాతం లేదా అంతకన్నా ఎక్కువ మొత్తాలను ఈక్విటీ ఆధారిత సెక్యూరిటీల్లో పెట్టుబడిగా పెడుతాయి. ఎంఎఫ్ వెబ్‌సైట్ల నుంచి ఆన్‌లైన్‌లో లేదా డిస్ట్రిబ్యూటర్ ఆధారిత ఎంఎఫ్ లావాదేవీ పోర్టల్‌ల ద్వారా పెట్టుబడులకు వీలుంటుంది. సిప్ ద్వారా కూడా పెట్టుబడులకు దిగవచ్చు. స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. వివిధ దేశ, విదేశీ పరిణామాలు ట్రేడింగ్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తుంటాయి. కాబట్టి ఇక్కడ ఒడిదొడుకులు చాలా సహజం. పెట్టుబడులు పెట్టే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం, ఆయా సాధనాల డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం ఉత్తమం. అలాగే పైన పేర్కొన్న సూచనలు విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. దీనికి మా పత్రిక ఎటువంటి బాధ్యత వహించదు. ఎవరి పెట్టుబడులకు వారిదే పూర్తి బాధ్యత. అవగాహన కోసమే ఈ మార్కెట్ పల్స్.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559